

## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 770940 09973 నంబర్‌లో సంప్రదించగలరు.

- నీలగిరివార్త న్యూస్ నెట్‌వర్క్

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com




మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్క్ 2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 01-03-2025 | సంపుటి : 15 | సంచిక : 220 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## పనిచేసిన వారికి పదవులు ఇస్తాం

- పనిచచేయని వారి పదవులు ఊడబెరుకుతాం
- రాహుల్ ప్రధాని అయితేనే దేశానికి రక్ష
- కష్టపడ్డవారికి గుర్తింపు ఎప్పుడూ ఉంటుంది
- పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో సీఎం రేవంత్

**హైదరాబాద్- నీలగిరివార్త :**
పదవులు రాలేదని కాంగ్రెస్ నేతలు ఎవరూ నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా పదవులు వస్తా-యన్నారు. రాహుల్ గాంధీని ప్రదాని చేయడమే లక్ష్యంగా అంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గాంధీ భవన్ లో జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో పాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.నాలుగైదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చాం. పార్టీలో నమ్మకంగా ఉన్నవారికి ఉన్నత పదవులు ఇచ్చాం. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నాం. మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఫీడ్‌బ్యాక్ తీసుకొని పదవులు ఇస్తాం. ప్రస్తుతం రెండేళ్ల కాలానికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం. మార్చి 10 లోపు జిల్లాల వారీగా ఇన్‌ఛార్జి మంత్రులు నామినేటెడ్ పదవులకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసే వరకూ మనం విశ్రమించొద్దన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవద్దు. రాహుల్ ప్రధాని అయితే, దేశం అభివృద్ధి అవుతుంది. కాంగ్రెస్‌కు తక్కువ.. ఎక్కువ.. అనే తారతమ్యాల్లేవు. అనుభవజ్ఞులైన ఇద్దరిని

మిగతా 2వ పేజీలో...



### నేతలకు మీనాక్షీ క్లాస్!


- గాంధీ భవన్‌లో కనిపించిన హంగూ ఆర్భాటాలు చూసి చిరాకు
- మీనాక్షి ఢిల్లీనుంచి సింపుల్‌గా రైల్లో రావటం, బొకేలు తేవటంపై అసహనం

# ఎస్ఎల్బీసీ పనుల్లో ప్రమాదం ఓ విషాదం!

- ప్రమాదకరపరిస్థితి అని కార్మికులు చెప్పినా, పనులు కావాలని వత్తిడి
- వారం రోజులుగా జరిగే పరిణామాల బాధాకర దృశ్యాల నేపథ్యం
- భద్రతాపరమైన ప్రమాణాలు లేకనే ప్రాజెక్టులు, పరిశ్రమల్లో ప్రమాదాలు
- ఏండ్ల తరబడి పనులు సాగడంతో కార్మికుల ప్రాణాలకు ముప్పు
- స్టీల్ రింగు పడిపోవడమంటే లోడ్‌ను లెక్కించే అంచనా తప్పిందా?
- షియర్జోన్ ఉన్న ఆ ప్రాంతంలో జియాలాజికల్ పరీక్షలు జరిగాయా ?
- డిజైన్ రూపొందించి గ్రౌంటింగ్, ఇతరత్రా చర్యలు తీసుకున్నారా?
- సమాధానం దొరకని సందేహాల అనూహ్య, అయోమయ పరిస్థితి?

బ్యూరోచీఫ్– నీలగిరివార్త :
నల్లగొండ జిల్లాకు సాగు,తాగునీరు అందించే లక్ష్యంతో నిర్మిస్తున్న శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్బీసీ) పనుల్లో ప్రమాదం ఓ విషాదం. గత ఐదురోజులుగా చోటుచేసుకుంటున్న పరిణామాలు సహజంగానే బాధ కలిగిస్తాయి. బాధిత కుటుంబాలకు రోదనను మిగిలుస్తుంది. పరిస్థితిని చూస్తుంటే అందులో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులు ప్రాణాల్తో బయట పడేనా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యం.శ్రీశైలం దోమలపెంటతో పాటు నల్లగొండ జిల్లా మన్యవారిపల్లి నుంచి రెండు వైపులా సొరంగం తవ్వకాలు చేపట్టారు. దీని ద్వారా నల్లగొండ జిల్లా కరువు పీడిత ప్రాంతాల్లో మూడు లక్షల ఎకరాలకు సాగునీరు,

మిగతా 2వ పేజీలో...



### ఆ 8మంది సజీవ సమాధి

- అత్యాధునిక రాడార్‌తో గుర్తించిన అధికారులు
- బురదలో కూరుకు పోయిన వారి శవాలు
- బయటకు తీసుకుని వచ్చేందుకు శ్రమిస్తున్న సిబ్బంది

**నాగర్‌కర్నూలు - నీలగిరివార్త :**
శ్రీశైలం లిఫ్ట్ బకింగ్ కెనాల్ టన్నెల్‌లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంలో ఎనిమిది మంది సజీవ సమాధి అయ్యారు. మృతుల్లో ఆరుగురు కార్మికులు, ఇద్దరు ఇంజనీర్లు ఉన్నారు. ప్రమాదం జరిగినప్పటి నుంచే అధికారులు, రెస్క్యూ

మిగతా 2వ పేజీలో...




### సొరంగం వద్ద మంత్రుల చేపలకూర విందు

- మాజీ మంత్రి కేటీఆర్ సంచలన ట్వీట్!
- విషాదంలో రాష్ట్ర మంత్రుల వినోదం అంటూ ఫైర్
- పండగపూట విద్యార్థులను పస్తులు ఉంచడమే ప్రజాపాలనా
- తెలంగాణలో ప్రజాపాలన పరాకాష్టకు చేరిందన్న వ్యాఖ్య.

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణలో ప్రజాపాలనపరాకాష్టకు చేరిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ట్వీట్ చేశారు. విషాదంలో మంత్రుల వినోదం అంటూ ఫైర్ అయ్యారు. హెలికాప్టర్ యాత్రలు చేపకూర విందుల్లో రాష్ట్ర మంత్రులు మునిగిపోయారంటూ ట్వీట్ చేశారు. మరో వైపు హాస్టల్ విద్యార్థులకు మాత్రం అన్నం పెట్టకుండా పస్తులు ఉంచుతున్నారని ధ్వజమెత్తారు. విద్యార్థులకు

మిగతా 2వ పేజీలో...



### వేం నరేందర్ రెడ్డికి ఎమ్మెల్సీ?

- ఓటుకు నోటు కేసులో రేవంత్ అరెస్టు అవ్వడంతో ఓ చిన్న లింక్
- అదే నేతను బీఆర్ఎస్ ఫిరాయింపు
- ఎమ్మెల్యేల సపోర్టుతోనే ఎమ్మెల్సీగా
- రేవంత్ టీడీపీలో ఉన్ననాటి నుంచే ప్రతి విషయంలోనూ సపోర్ట్
- రేవంత్ క్యాంప్ హైలెట్ చేయడం మామూలుగా లేదు
- తెలంగాణ రాజకీయ శ్రేణులలో ఆసక్తికర చర్చనీయాంశం

2లో



2లో

### 2న నగరంలో ఉప రాష్ట్రపతి పర్యటన

భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష

### 6న మంత్రివర్గ సమావేశం

పలు కీలక అంశాలపై నిర్ణయాలు 2లో

## దేశ ప్రగతి, రక్షణకు నూతన ఆవిష్కరణలు అవసరం

- దేశరక్షణలో హైదరాబాద్ కీలకం
- గచ్చిబౌలిలో నేషనల్ సైన్స్‌డే ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త :**
దేశాన్ని రక్షించడంలో హైదరాబాద్ అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవారం నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఎగ్జిబిషన్‌ను కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. డీఆర్‌డీవో, డిఫెన్స్, ఏరోస్పేస్ ఉత్పత్తులకు చెందిన 200 స్టాల్స్ ప్రదర్శించారు. డిఫెన్స్,




ఏరోస్పేస్ రంగంలో భారత సామర్థ్యాలను ప్రదర్శించేలా స్టాల్స్ ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ జరగనుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపై ఉందని చెప్పారు. బీడీఎల్, డీఆర్డీఓ, మిదానీ, హెచ్ఏఎల్ వంటి దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తయారు చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి హైదరాబాద్ నగరం, హైదరాబాద్ చుట్టూ పరిశ్రమలు ఉన్నాయన్నారు. లక్షలాది మంది విద్యార్థులకు దేశభక్తి , దేశాన్ని

మిగతా 2వ పేజీలో...

## ఏం చేశారో చెప్పండి!

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి 9 పేజీల లేఖ
- ప్రాజెక్టుపై కిషన్‌రెడ్డిని, ప్రధానిని కలిసిన విషయాన్ని గుర్తుచేసిన రేవంత్
- మెట్రో విస్తరణకు ఐదు కారిడార్ల ప్రతిపాదలను చేశామని వివరణ

**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి 9 పేజీల లేఖ రాశారు. 'తెలంగాణ రాష్ట్రానికి ప్రాజెక్టుల మంజూరులో కేంద్ర క్యాబినెట్ మంత్రిగా మీ బాధ్యతను గుర్తు చేయడం కోసం లేఖ' అని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రాలకు ప్రాజెక్టుల మంజూరులో సీఎం రేవంత్ రెడ్డి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారన్న వ్యాఖ్యలు పూర్తి బాధ్యతారాహిత్యమని, తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రిగా తెలంగాణకు కిషన్ రెడ్డి ఏం చేశారో చెప్పాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి హైదరాబాద్ మెట్రో ఫేజ్, ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్), మూసీ పునరుజ్జీవనం, రీజినల్ రింగ్ రైలు, డ్రైపోర్ట్ ఏపీలోని బందరు సీ పోర్టుకు




గ్రీన్ ఫీల్డ్ రహదారి కీలకమని అన్నారు. వాటి నిర్మాణాలకు సంబంధించి అనుమతుల కోసం కేంద్ర ప్రభుత్వ విధివిధానాలను పూర్తిగా పాటిస-్తున్నామని తెలిపారు. ఆయా ప్రాజెక్టుల సాధన కోసం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులతో పాటు మిమ్మల్ని (కిషన్ రెడ్డి) కలిసిన విషయాన్ని గుర్తు చేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మెట్రో ఫేజ్ –1 69 కి.మీ. నిర్మాణాన్ని ఉమ్మడి రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మెట్రో రాకతో హైదరాబాద్

మిగతా 2వ పేజీలో...

## అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

- ప్రజల్లోకి బడ్జెట్‌ను తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ

**అమరావతి- నీలగిరివార్త :**
సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్‌కు రూపకల్పన చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. బడ్జెట్ ప్రవేశ పెట్టిన అనంతరం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షత టీడీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఇబ్బందికర పరిస్థితుల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నామన్నారు. దీనిని ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని, వచ్చే ఎన్నికల్లో కూడా టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలన్నారు. మళ్లీ అసెంబ్లీకి రావాలి అనే భావనతో ఎమ్మెల్యేల పనితీరు ఉండాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం ఉండాలని.. ఎక్కడా విభేదాలకు



తావు లేదని, గ్రూపులు కడితే సహించేది లేదని హెచ్చరించారు.కష్టాల్లో కూడా మంచి బడ్జెట్‌ను ప్రజలకు అందించామని అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ రూప కల్పన చేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎంపీ లకు దిశానిర్దేశం చేశారు. వైకాపా పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ప్రజలు గుర్తిం చారన్నారు. ఈ బడ్జెట్‌ను ప్రజల్లోకి

మిగతా 2వ పేజీలో...

## మామునూరు ఎయిర్‌పోర్టుకు రెక్కలు

- విమానాశ్రయ విస్తరణకు కేంద్రం ఆమోదం
- ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
వరంగల్ నగర ప్రజలకు కేంద్రం శుభవార్త అందించింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎయిర్‌పోర్ట్ కలనినెరవేర్చింది. వరంగల్ జిల్లాలోని మామూనూర్‌లో విమానాశ్రయ అభివృద్ధికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం అనుమతి ఇవ్వడంపై సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి కొండ సురేఖ, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.శంషాబాద్ నుంచి 150 కిలోమీటర్ల దూరంలో మరో ఎయిర్‌పోర్టు ఉండరాదని జీఎంఆర్ సంస్థ గతంలో ఒప్పందం చేసుకుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం, రామ్మోహన నాయుడు జరిగిన చర్చల తర్వాత జీఎంఆర్ సంస్థ కూడా ఎలాంటి అభ్యంతరం లేదని తెలపింది. దీంతో విమానాశ్రయ పనులు చేపట్టేందుకు



పౌరవిమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఎయిర్‌పోర్ట్ పరిధిలో 696 ఎకరాల స్థలం ఉంది. ఆ భూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమి కొంత రన్‌వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్‌స్ట్రుమెంట్ ఇన్‌స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నారు. ఈ మేరకు భూసేకర జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.205 కోట్లను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మామ-నూరు ఎయిర్ పోర్ట్ ఆపరేషన్స్‌కి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. జీఎంఆర్ అంగీకారం తెలపడంతో విమానాశ్రయం పనులు చేపట్టేందుకు పౌరవిమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీని రామ్మోహన్ నాయుడు ఆదేశించారు. మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి

మిగతా 2వ పేజీలో...

# నేతలకు ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షీ క్లాస్!

- గాంధీ భవన్ లోకనిపించిన హంగూ ఆర్భాటాలు చూసి చిరాకు
- మీనాక్షి ఢిల్లీనుంచి సింపుల్‌గా రైల్లో రావటం, బొకేలు తేవటంపై అసహనం

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**



తెలంగాణ నూతన ఏఐసీసీ ఇంచార్జ్ గా నియమించబడిన మీనాక్షి నటరాజన్ తొలిసారిగా రాష్ట్రానికి చేరుకున్న విషయం తెలిసిందే! శుక్రవారం ఉదయం రైల్లో కాచిగూడ రైల్వే స్టేషన్ కు చేరుకున్న ఆమెకు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కందువాకప్పిస్వాగతంపలికారు తర్వాత గాంధీ భవన్ లో జరగనున్న తెలంగాణ ప్రదేశ్ కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి మీనాక్షీనటరాజన్ హాజరైనసమయం లో అక్కడ కనిపించిన హంగూ ఆర్భాటాలు చూసి కాంగ్రెస్ నేతలకు క్లాస్ పీకారు. అదే విధంగా గాంధీభవన్ లో నేతల హడావుడి పై చూసి ఆమె చిరాకు పడ్డారు. బొకేలువద్దనిముందే వారించినప్పటి కీ పలువురు నేతలు బొకేలు తీసుకురావడంతో అసహనం వ్యక్తం చేశారు. కాగా తెలంగాణ నూతన ఏఐసీసీ ఇంచార్జ్‌గా నియమించిన మీనాక్షి ఢిల్లీ నుంచి చాలా సింపుల్ గా రైల్లో వచ్చారు. కాగా కాసేపటి క్రితమే పీసీసీ విస్తృతస్థాయి సమావేశం మొదలైంది. ఈ సమావేశానికి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహిస్తున్నారు.

# 6న మంత్రివర్గ సమావేశం

**పలు కీలక అంశాలపై నిర్ణయాలు**

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**

తెలంగాణ కేబినెట్ మార్చి 6న సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు.కులగణన ప్రాతిపదికన రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం భావిస్తున్న తరుణంలో ఈ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోనున్నారు. పార్లమెంట్‌లో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై మంత్రివర్గంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది.సర్వేలో పాల్గొనని వారి కోసం రాష్ట్రంలో నిర్వహించిన రెండో విడత కుల గణనకు సంబంధించిన గణాంకాలపై మంత్రివర్గం చర్చించే అవకాశం ఉంది. మార్చి 3తో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియనుండటంతో కొత్త రేషన్ కార్డుల పంపిణీపై మంత్రివర్గంలో చర్చించే అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పలు అంశాలపై కేబినెట్ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

# 2న నగరంలో ఉపరాష్ట్రపతి పర్యటన

**భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష**

**హైదరాబాద్- నీలగిరివార్త :**



మార్చి 2వ తేదీన రాష్ట్రంలో ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా తగిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో శుక్రవారం సచివాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆమె సూచించారు. కాగా ఉపరాష్ట్రపతి హైదరాబాద్ లోని ఐఐటిని సందర్శించి అక్కడి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులతో ముచ్చటిస్తారని సిఎస్ తెలియజేశారు. అనంతరం నగరంలోని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో కూడా పాల్గొని అదే రోజు తిరిగి న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు.ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సి.ఎస్ సూచించారు. ఆర్ అండ్ బి శాఖ, పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వైద్యారోగ్య శాఖకు అర్హులైన వైద్యులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు. ఈ సమావేశంలో హోం స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, పొలిటికల్ సెక్రటరీ రఘునందన్ రావు, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ ఎస్ హరీష్, హైదరాబాద్, సంగారెడ్డి కలెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి.

# ఏం చేశారో చెప్పండి!

మొదటిపేజీ తరువాయి..

నగరంలో అభివృద్ధి పరుగులు పెట్టిందని, గత పదేళ్లలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 ప్రాజెక్టను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, సీఎంగా తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత హైదరాబాద్ మెట్రో ఫేజ్-11 ప్రాజెక్టుపై పూర్తి సా-యిలో దృష్టి సారించామని తెలిపారు. మెట్రో సేవలను విస్తరించడమే లక్ష్యంగా అయిదు కారిడార్లను ప్రతిపాదించామన్నారు. నాగోల్- రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 3.2.), ఎంజీబీఎస్- చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్-పటాన్ చెరు (13.4 కి.మీ.), ఎల్బీనగర్-హయత్ నగర్ (7.1 కి.మీ.). ఈ ఐదు కారిడార్ల నిర్మాణానికి రూ. 24,269 కోట్లతో ప్రతిపాదనలు ఆమోదించాలని నాటి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీకి (2024, జనవరి 4వ తేదీ) వినతిపత్రం అందజేశామని చెప్పారు. 2024, అక్టోబరు ఏడో తేదీన ప్రస్తుత కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్కు ప్రతిపాదనలు అందజేశామని తెలిపారు. 2024, నవంబరు నాలుగో తేదీన రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖకు మెట్రో ఫేజ్-11 డిటైయిల్డ్ రిపోర్ట్ సమర్పించామని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. 2024, డిసెంబరు 12వ తేదీన ఢిల్లీలో తాను మీతో (కిషన్ రెడ్డి) సమావేశమై హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన వివరాల లేఖను అందజేశానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసినప్పుడు 2025, ఫిబ్రవరి 26వ తేదీన ఇదే అంశంపై లేఖ అందజేశానన్నారు. మెట్రో ఫేజ్-కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టాలని అన్ని లేఖల్లో స్పష్టంగా వివరించినట్లు తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

మొదటిపేజీ తరువాయి..

స్తుతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే అని అన్నారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలని చెప్పారు. ఆర్థిక కష్టాలు ఉన్నా జాగ్రత్తగా ముందుకు వెళ్తున్నామని వ్యాఖ్యానించారు. పార్టీని ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ కేడర్‌కు చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ఈ భేటీకి టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిచి రావాలనే పట్టుదలతో ఈ రోజు నుంచే కష్టపడి పని చేయాలని కేడర్‌కు సీఎం చంద్రబాబు సూచించారు. నాయకుల పని తీరుపై తాను ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పిస్తున్నానని చెప్పారు. తాను త్వరలో నేతలు, కార్యకర్తలను పిలిపించి ప్రత్యేకంగా మాట్లాడుతానని అన్నారు. కేడర్ పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. పార్టీని అలా వదిలేస్తే అందరం మునుగుతామని హెచ్చరించారు.

# మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్క్

- దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం
- ఫిక్కీ సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్- నీలగిరివార్త :**

రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తామని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు, పారిశ్రామికవేత్తలు, అధికారులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమిస్తాం. ప్రత్యేక బృందం ఇచ్చే నివేదిక ఆధారంగా దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకుంటామని శ్రీధర్‌బాబు తెలిపారు. ఫిక్కిలో నిర్వహించిన తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రైజెస్ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇండస్ట్రియల్ పార్కుల్లో ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు 10 శాతం ప్రత్యేకంగా కేటాయిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే సమాజం




అభివృద్ధి చెందుతుంది. చేవెళ్ల డిక్లరేషన్‌లో దళితులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుంది. దళితుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమే. ఓవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూనే.. మరోవైపు సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించాం. పారిశ్రామికవేత్తలకు రాయితీగా అందాల్సిన బకాయిలు రూ.4500 కోట్లకు పైనే ఉన్నాయి. వీటిలో రూ.2,200 కోట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకే రావాల్సి ఉంది. మేం అధికారంలోకి రాగానే ఈ బకాయిల చెల్లింపుపై దృష్టి సారించాం. వచ్చే నెలలో రూ.300 కోట్లు చెల్లిస్తాం. ఎక్కువ మంది కార్మికులకు ఉపాధి అందించే ఎంఎస్ఎంఈ ప్రత్యేక పాలసీ తీసుకొచ్చాం. స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులను అందిస్తాం. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. రుణాలు పొందటంలో ఔత్సాహిక ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. తమిళనాడు, కర్ణాటకలో పారిశ్రామిక విధానాలపై అధ్యయనం చేయడానికి కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు.

# వేం నరేందర్ రెడ్డికి ఎమ్మెల్సీ?

- ఓటుకు నోటు కేసులో రేవంత్ అరెస్టు అవ్వడంతో ఓ చిన్న లింక్
- అదే నేతను బీఆర్ఎస్ ఫిరాయింపు
- ఎమ్మెల్యేల సపోర్టుతోనే ఎమ్మెల్సీగా
- రేవంత్ టీడీపీలో ఉన్ననాటి నుంచే ప్రతి విషయంలోనూ సపోర్ట్
- రేవంత్ క్యాంప్ హైలెట్ చేయడం మామూలుగా లేదు
- తెలంగాణ రాజకీయ శ్రేణులలో ఆసక్తికర చర్చనీయాంశం

**బ్యూరోచీఫ్- నీలగిరివార్త :**

తెలంగాణ ముఖ్యమంత్రి ఒక కాంగ్రెస్ నేతకుఎమ్మెల్సీఇవ్వడం మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇగోను హర్ట్ చేసేలా ఉందన్న చర్చలు తెలంగాణ రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. రేవంత్ రెడ్డి అత్యంత సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డికి ఎమ్మెల్సీ ఇప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు



ఐనప్పటి నుంచే వేం నరేందర్‌రెడ్డి ఇంకా చెప్పాలంటే రేవంత్ తెలుగుదేశంలో ఉన్నప్పటి నుంచే రేవంత్‌కు ప్రతి విషయంలోనూ సపోర్ట్ చేస్తూ వస్తున్నాడు. వేం నరేందర్‌రెడ్డికి ఎమ్మెల్సీ ఇవ్వడానికి గతంలో ఓటుకు నోటు కేసులో రేవంత్ అరెస్టు అవ్వడం వెనక ఓ చిన్న లింక్ ఉంది. దీనికో హిస్టరీ కూడా ఉంది. రేవంత్ రెడ్డి గతంలోతెలుగుదేశంపార్టీఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డిని ఓటుకు నోటు కేసులో బుక్ చేసేందుకు స్టీఫెన్‌సన్‌ను ప్రయోగించారన్న ప్రచారంఉంది. ఈ ట్రాప్ వెనక ఎవరి హస్తం ఉందన్న దానిపై రకరకాల వాదనలు ఉన్నాయి. అయితే వేం నరేందర్‌రెడ్డిని ఎమ్మెల్సీని చేసేందుకే రేవంత్ అక్కడకు ఓటు అడిగేందుకు వెళ్లాడు. అప్పట్లో తెలుగుదేశం పార్టీ నుంచి వేం నరేందర్‌రెడ్డి ఎమ్మెల్సీగా బరిలో ఉన్నారు.ఆ రోజు ఆయన గెలుపుకు సరిపడాబలం తెలుగుదేశంకు ఉంది. కానీ బీఆర్ఎస్ కొంత మందిని ఆకర్షించింది. దీంతో నరేందర్‌రెడ్డి గెలుపు కష్టం అయ్యింది. అందుకే ముత్తయ్య అనే ఫాస్టర్ ద్వారా స్టీఫెన్సన్‌తో టీడీపీ వర్గాలు ఓటు కోసం ఏవేవో వ్యవహారం నడిపించారు. ఆయనతో రేవంత్ మాట్లాడేందుకు వెళ్లిన సమయంలో ట్రాప్ చేశారని రేవంత్ క్యాంపు ఆరోపిస్తోంది. అప్పుడు వేం నరేందర్‌రెడ్డి ఎమ్మెల్సీగా ఓడిపోయారు. కేసుల పాలయ్యారు. ఇప్పుడు అదే నేతను బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల సపోర్టుతోనే ఎమ్మెల్సీగా గెలిపించే ప్రయత్నంలో రేవంత్ ఉన్నారట. ఇది ఇప్పుడు కేసీఆర్ ఇగోనుహర్ట్ చేసేలా ఉందని ఉందంటూ రేవంత్ క్యాంప్ హైలెట్ చేయడం మామూలుగా లేదంటున్న రాజకీయ పరిశీలకులు.

# పనిచేసిన వారికి పదవులు ఇస్తాం

మొదటిపేజీ తరువాయి..

ఇప్పటికే రాజ్యసభకు నామినేట్ చేశాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. రాష్ట్రంలో కులగణన అనేది అతిపెద్ద కార్యక్రమం. దేశంలోనే అత్యధిక పన్నులు కడుతున్న రాష్ట్రం తెలంగాణ. కష్టపడి పనిచేసే వారికి అవకాశాలు ఇవ్వాల్సిన బాధ్యత పార్టీపైనే ఉంటుందని అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుంది అని తెలిపారు. పని చేసిన వారి జాబితాను కొత్త ఇంఛార్జ్ సిద్ధం చేస్తారు.. కొందరికి పదవులు రాలేదు.. మొదటి విడతలో కార్పొరేషన్ చైర్మన్లు రెండేళ్లు అవకాశం ఇచ్చాం.. పని తీరు సరిగ్గా లేని వారిని కొనసాగించామని పేర్కొన్నారు. ఇప్పుడు ఏం అనను.. రెన్యువల్ కోసం వస్తారు కదా అప్పుడు చెప్తానని తెలిపారు. పదవి వచ్చింది కదా అని కూర్చున్న వాళ్లకు కొనసాగింపు ఉండదని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు. ఇక, మార్చి 10వ తేదీ లోపు ఇంఛార్జ్ మంత్రులు జిల్లాకు వెళ్ళండి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దేవాదాయ కమిటీలు, మార్కెట్ కమిటి డైరెక్టర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి.. వాటికి సంబంధించిన జాబితా సిద్ధం చేయండి.. అందరికీ పదవులు ఇచ్చేద్దాం.. అలాగే, పదవులు వచ్చిన వాళ్ళు.. పదవి వచ్చింది నేను ఎందుకు పని చేయడం అనుకుంటున్నారు.. పదవి రాని వారు, పదవి రాలేదు కదా నేననేందుకు పని చేయడం అని అనుకుంటున్నారు.. మంచిని మైక్ లో చెప్పండి.. ఇక, పార్టీ నాయకులకు నా విజ్ఞప్తి.. ఏదైనా సమస్య అంటే చెవిలో చెప్పండి అన్నారు. గుజరాత్ మోడల్ సక్సెస్ మోడల్ కాదు.. ఆయన ప్రమోట్ చేసుకున్నారు.. టాక్స్ కలెక్షన్ లో తెలంగాణ నే టాప్.. ఆరో ప్లేస్ లో గుజరాత్ ఉంది.. విదేశీ పెట్టుబడులు తెచ్చింది తెలంగాణ.. వరి ధాన్యం పండించిన మొదటి రాష్ట్రం తెలంగాణ.. కాళేశ్వరం లేకుండానే కోటి 56 లక్షల టన్నులు పండించామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. అలాగే, రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసే వరకు కసి తగ్గొద్దు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మేము కష్ట పడుతున్నాం.. మీరంతా కష్ట పడాలన్నారు. అనుకూల వాతావరణం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడండి అని చెప్పుకొచ్చారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు అందరు అక్కడికి వెళ్లారు.. రెస్క్యూ ఆపరేషన్ ను మంత్రులు దగ్గరుండి మరి పరిశీలించారు అని చెప్పారు. ఇక, కాస్మటిక్ చార్జీలు కేసీఆర్ పెంచలేదు.. మనం పెంచాము అని రేవంత్ రెడ్డి తెలిపారు.

# మామునూరు ఎయిర్‌పోర్టుకు రెక్కలు

మొదటిపేజీ తరువాయి..

అడ్డంకిగా ఉన్న 150 కి.మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి. భారత్, చైనా యుద్ధ సమయంలో కీలక సేవలందించాయి. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ 'రెక్కలు' రానున్నాయి. అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్‌క్రాఫ్ట్‌లు నడుస్తున్న ఈ విమానాశ్రయం నుంచి మళ్లీ విమానం ఎగరనుంది. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో మామునూరు ఎయిర్‌పోర్టు కల సాకారమైందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో ఎయిర్‌పోర్టు పనులు వేగవంతం అవుతాయన్నారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం అనుమతి తెలపడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్ర పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

# సొరంగం వద్ద మంత్రుల చేపలకూర విందు

మొదటిపేజీ తరువాయి..

కనీసం తిండి పెట్టలేని దుస్థితిలో రేవంత్ ప్రజా ప్రభుత్వం ఉందన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండనాగుల ఎస్టీ బాలుర హాస్టల్ సిబ్బంది అన్నం వండలేదు గుడిలో తినండి అని విద్యార్థులకు ఆదేశాలు ఇచ్చారని తన %శ% పోస్టులో కేటీఆర్ పేర్కొన్నారు.కొండనాగులలో ఎస్టీ బాలురహాస్టల్లోశివరాత్రి పండుగ రోజు 380 మందికి గాను 200 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. అయితే మధ్యాహ్న భోజనం గుడిబండ శివాలయంలో చేసే అన్నదానానికి వెళ్ళి తినాలని, రాత్రి భోజనం కోసం వీరంరాజుపల్లి లోని గంగమ్మ దేవాలయంలో అన్నదానానికి వెళ్లి తినమని విద్యార్థులకు చెప్పి వంట చేయలేదన్నారు.భోజనం కోసం అంత దూరం నడిచి వెళ్ళే ఓపిక లేక విద్యార్థులు పస్తులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎల్బీసీ సొరంగం కూలడంతో చిక్కుకుపోయిన కార్మికులను కాపాడదానికి రిస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్న విషయం తెలిసిందే! ఈ పనులను పరిశీలించడానికి వెళ్లిన మంత్రులు చేపలకూర వండించుకుని తిన్నారంటూ నిన్న సాయంత్రం నుంచి సోషల్ మీడియాలో ఓ ఫొటో చక్కర్లు కొడుతోంది. తాజాగా అదే ఫొటోను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ షేర్ చేశారు.

# దేశ ప్రగతి, రక్షణకు నూతన ఆవిష్కరణలు అవసరం

మొదటిపేజీ తరువాయి..

రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తిని, అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేకమైన ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రతి ఏటా లక్షకుపైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్ చదివి, అమెరికాకు వెళ్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. వారిలో దేశభక్తితో, దేశ రక్షణ ప్రాధాన్యతనలు వివరించడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ నుంచి కేవలం ఐటీ ప్రొఫెషనల్స్ మాత్రమే అమెరికాకు వెళ్లకుండా, దేశ రక్షణ రంగానికి అవసరమైన సమర్థవంతమైన ఇంజినీర్లు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ రక్షణ కోసం అవసరమైన ఇంజినీర్లను తయారుచేయడం మరింత ముఖ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందు, ఆ తర్వాత కూడా హైదరాబాద్‌లో బీడీఎల్, హెచ్ఏఎల్, మిదాని, డీఆర్‌డీఓ వంటి అనేక సంస్థలు దేశ రక్షణ కోసం ఉత్పత్తి రంగంలో విశేషంగా పని చేస్తున్నాయని తెలిపారు. దేశ రక్షణ రంగానికి హైదరాబాద్, బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. గతంలో మీతో చర్చించినట్లుగా హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌గా ప్రకటించాలని.. తద్వారా భారీగా పెట్టుబడులు వస్తాయని అన్నారు. రాకెట్ తయారీ సహా ఆకాశ మార్గం (స్కై రూట్) వంటి స్టార్టప్‌లు అభివృద్ధి చెందుతాయని.. అందుకోసం కేంద్ర ప్రభుత్వ సహకారం, మద్దతు అవసరమని తెలిపారు. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు తాము ప్రయత్నిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఎస్ఎల్బీసీ పనుల్లో ప్రమాదం ఓ విషాదం!

మొదటిపేజీ తరువాయి..

516 ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాలకు తాగునీటిని అందించాల్సి ఉంది. ఇందుకోసం 30 టీఎంసీల జలాలను శ్రీశైలం రిజర్వాయర్ నుంచి రెండు టన్నెల్ల గ్రావిటీ ద్వారా తరలించాలనే లక్ష్యంతో 1978లో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. మొత్తంగా 43.93 కి.మీ సొరంగం తవ్వాల్సి ఉంది. రెండు దశాబ్దాల్లో 34.372 కిలోమీటర్లు తవ్వారు. ఇంకా 9.56 కిలోమీటర్ల మేర పెండింగ్ లోఉంది. నాలుగేండ్ల ల్లో పూర్తిచేయాల్సిన ఈ ప్రాజెక్టు, 20 ఏండ్లయినా కొనసాగు తుండటమే ఆశ్చర్యం.ఆ కాలంలో ఉన్న ప్రభుత్వ అలక్ష్యం,తాజా దారుణ పరిస్థితికి కారణం. బీఆర్ఎస్ సర్కారు పట్టించుకోలేదు. కొత్త ప్రభుత్వం వచ్చాక రూ.2 వేల కోట్లు ఇచ్చి మళ్లీ పనులకు శ్రీకారం చుట్టింది. 43 కిలోమీటర్ల సొరంగ మార్గాన్నిసాహసోపేతంగా నిర్మిస్తున్న తరుణంలో ఈ ప్రమాదం జరగడం సొరంగం పనుల నాణ్యతను ప్రశ్నించేదే? ఏండ్లతరబడి పనులు సాగడమూ కార్మికుల ప్రాణాలకు ముప్పు తెచ్చిందని చెప్పకతప్పదు. సొరంగం పైకప్పు నుంచి మట్టిరాలి పడుతున్నదని చెప్పినా, పనులు చేయాల్సిందేనని కార్మికులపై సదరు కంపెనీ ఒత్తిడి తేవడం అన్యాయం.సహించకూడనిది. భద్రతాపరమైన ప్రమాణాలు లేకే సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రాణనష్టమూ చోటుచేసుకుంటున్నది. వీటికి ప్రభుత్వాలే బాధ్యత వహించాలి. టన్నెల్లో పేరుకుపోయిన మట్టిదిబ్బలు బురద,నీటిఊటసహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నవేళ, దాదాపు 14 సర్కారీ ఏజెన్సీలు శ్రమిస్తున్నాయి.ఆర్మీ, ఎన్డీ ఆర్ఎస్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా తదితర సంస్థలు చేస్తున్న ప్రయత్నాలతో ఫలితం రాలేదు. తాజాగా నేవీకి చెందిన మెరైన్ కమాండోలు, బీఆర్వో సిబ్బందితో అపరేషన్ మార్కోస్కు శ్రీకారం చుట్టారు.టన్నెల్ బోర్ మెషిన్ టెక్నాలజీ ద్వారా పనులను చేపట్టడం, క్షేత్రస్థాయిలో సాంకేతిక సమస్యలు,తదితర సవాళ్ల నేపథ్యం లో సొరంగం తవ్వకం పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్నది. నీరు తోడే పనులతోపాటు ఆక్సిజన్ ను సైతం లోపలికి పంపుతున్నారు. ప్రమాద ఘటనపై అనేకానేక విశ్లేషణలు జరుగుతున్నాయి. ప్రధానంగా షియర్జోన్ ఉన్న ఆ ఎనిమిది మీటర్ల పరిధిలో జియాలాజికల్ పరీక్షలు జరిగాయా ? జరిగితే డిజైన్ రూపొందించి గ్రౌంటింగ్, ఇతరత్రా చర్యలు తీసుకున్నారా? దాని ఆధారంగానే పనులు చేపట్టారా? తదితర సున్నితమైన అంశాలపై ఇంజినీరింగ్ తరగతుల్లో చర్చ నడుస్తున్నది. ఇందులో ఏ ఒక్క లోపం తలెత్తినా మొత్తానికే మోసం వస్తుందని ఇంజనీర్ ల అభిప్రాయం. ప్రధానంగా సొరంగం పైకప్పు కూలినప్పుడు స్టీల్ రింగు పడిపోవడమంటే లోడ్ను లెక్కించే అంచనా తప్పి, అది డిజైన్ లోపానికి దారితీసిందా? తద్వారా నిర్మాణంలో ఏదైనా లోపం తలెత్తిందా? అనేది పరిశీలనలో తేలుతుందని నిపుణుల అంచనా. ఈ ప్రమాదంపై జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) స్పందన ఇంకా రాలేదు. సీఎం సమీక్షలుచేస్తున్నారు.ప్రధాని ఫోన్ తో హడావుడి పెరిగింది. ఇద్దరు రాష్ట్రమంత్రులు అక్కడే బైఠాయించి సహాయకకార్యక్రమాల్ని పర్యవేక్షిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఏజెన్సీలు, మంత్రులుఘటనాస్థలంలోకార్మికుల్ని రక్షించేందుకు ఒకవైపు ప్రయత్నాలు చేస్తుంటే, మరోవైపు రాజకీయ విమర్శలూ యధాలాపంగా వెల్లువెత్తుతున్నాయి. పనులు మొదలు పెట్టగానే ప్రమాదాలా? అని కొందరు, సుంకిశాల రిటైనింగ్ వాల్ కుప్పకూలిన ఘటన మరవకముందే ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదమంటూ బీఆర్ఎస్,బీజేపీ తప్పుబడుతున్న పరిస్థితి. విమర్శలు చేయడమేకాదు, నిర్మాణాత్మక సలహాలు, సూచనలు చేయాల్సిన బాధ్యతా ప్రతిపక్షానిది. ఏదిఏమైనా ప్రస్తుత ఘటనకు సర్కారుదే బాధ్యత. మరో రెండు రోజుల్లో అపరేషన్ ను ముగిస్తామనిమంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి తోపాటు అధికారులు కూడా చెబుతుండటం గమనార్హం. బాధిత కుటుంబాలను ఆదుకోవడంతోపాటు విలువైన ప్రాణాలను కాపాడేందుకు అయ్యే ఖర్చుకు వెనుకాడకుండా ముందడుగు వేయడమే సర్కారు కర్తవ్యం.

# ఆ 8మంది సజీవ సమాధి

మొదటిపేజీ తరువాయి..

బృందాలు రంగంలోకి దిగి క్షతగాత్రుల ఆచూకీ కోసం గాలిస్తున్నారు. మట్టిలో వారు మూడు మీటర్ల లోతులో కూరుకుపోయినట్లు అధునాతన పరికరాలు సూచించాయి. వీరు బతికి ఉంటారన్న ఆశతో చేపట్టిన పనులకు అవరోధాలు కలిగినా ముందుకు సాగారు. గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్ మెషీన్ ద్వారా మట్టిలో కూరుకుపోయిన 5 మృతదేహాలు గుర్తించారు. ఈ 5 మృతదేహాలను వెలికి తీయడానికి మరింత సమయం పడుతుందని, కొన్ని మీటర్ల లోతు మట్టిలో మృతదేహాలు కూరుకు పోయినట్లు తెలుస్తోంది. మిగతా ముగ్గురి మృతదేహాల కోసం గాలిస్తున్నారు. ప్రమాద స్థలంలో రక్షణ చర్యలను వేగవంతం చేసేందుకు నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ రంగంలోకి దిగింది. భూమిలో కూరుకుపోయిన వారి స్థితిని తెలుసుకునేందుకు ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తోంది. జీరో గ్రావిటీ పెనట్రేటింగ్ రాడార్ టెక్నాలజీని ఉపయోగించి, భూమిలోకి తొలగిపోయిన వారిని గుర్తించేందుకు ప్రత్యేక బృందం శ్రమిస్తోంది. మిషన్ ఆధారంగా ఎన్జీఆర్ఐ బృందం టన్నెల్‌ను పూర్తిగా స్కాన్ చేసింది. దీని సాయంతో టన్నెల్‌లో ఐదు అనుమానాస్పద ప్రదేశాలను గుర్తించింది. ఈ ప్రాంతాల్లో శరీర నిఘా కోసం మార్కింగ్ నిర్వహించారు. రక్షణ బృందాలు ఆచూకీని కనుగొని, బాధితుల మృతదేహాలను వెలికితీసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.


**FORM IV**

(See Rule 8)

Statement about Ownership and Other Particulars about newspaper

NEELAGIRI VAARTHA RNI Reg No: APTEL/31957/2009.

| | |
|---|---|
| 1. Place Of Publication | : RANGA REDDY |
| 2. Periodicity Of Its Publication | : DAILY |
| 3. Priniter's Name | : GUNTOJU VISHNU MURTHY |
| Nationality | : INDIAN |
| Address | : Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Ranga Reddy (Dist) Telangana State. Pin : 501505. |
| 4. Publisher's Name | : GUNTOJU VISHNU MURTHY |
| Nationality | : INDIAN |
| Address | : Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Ranga Reddy (Dist) Telangana State. Pin : 501505. |
| 5. Editor's Name | : GUNTOJU VISHNU MURTHY |
| Nationality | : INDIAN |
| Address | : Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Ranga Reddy (Dist) Telangana State. Pin : 501505. |
| | : GUNTOJU VISHNU MURTHY |
| | : Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Ranga Reddy (Dist) Telangana State. Pin : 501505. |
| 6. Name and Address of Individuals who own the newspapaer and Parteners of shareholers more than one per cent of The Total Capital | : GUNTOJU VISHNU MURTHY, : Plot No : 108, : Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Ranga Reddy (Dist) Telangana State. Pin : 501505. |

I GUNTOJU VISHNU MURTHY hereby declare that the particulars are given the above are true to the best of my knowledge and belief.

Date : 01-03-2025
Place: RANGA REDDY

Sd/
( GUNTOJU VISHNU MURTHY )
Publisher


printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# ఎమ్మెల్సీ పట్టభద్రులు 74 % శాతం, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ 94% ఓటింగ్ శాతం

### బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 28:
మెదక్ జిల్లాలో గురువారం జరిగినటువంటి పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటింగ్ శాతం 74%,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ 94% శాతం నమోదు కావడం జరిగింది.ఢిల్లీలో నరేంద్ర మోడీ సంక్షేమ అభివృద్ధి మెదక్ పార్లమెంట్ లో మన రఘునందన్ రావు పోరాడి నైజానికి ఆకర్షితులై టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యకి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసినటువంటి ఓటరు మహాశీయులకు ప్రత్యేక ధన్యవాదములు టీచర్స్ పట్టభద్రుల ఈ సమస్యలైనా భారతీయ జనతా పార్టీతోనే సాధ్యం మీయొక్క విశ్వాసాన్ని ఈ సమస్య అయినా పరిష్క రించడమే ధ్యేయంగా అనుక్షణం పనిచేసే మన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు కి చేదోడుగా మరో ఇద్దరినీ బలాన్ని అందిస్తే ఏ సమస్య అయినా పరిష్కారమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుంది.అదేవిధంగా ఎన్నో రోజులుగా ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అనుక్షణం పనిచేసినటువంటి భారతీయ జనతా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మెదక్ జిల్లా ప్రజలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# ఘనంగా ప్రపంచ టైలర్స్ దినోత్సవం

### కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్న టైలర్స్ అసోసియేషన్ సభ్యులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
ప్రపంచ టైలర్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున వేములవాడ పట్టణంలోని లేడీస్ టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబరలు జరుపుకున్నారు అనంతరం ఒకరికి ఒకరు స్వీట్స్ తినిపించుకున్నారు ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ సింగర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ టైలర్స్ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని టైలర్స్ అసోసియేషన్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే టైలర్స్ వారికీ ఈ మధ్యకాలంలో రెడీమేడ్ దుస్తుల వలన చాలామంది వృత్తిని కొనసాగించలేకపోతున్నారని అలాగే పలు షాపింగ్ మాల్స్ యజమాన్యం కూడా కొందరితోని కుమ్మక్కై టైలరింగ్ వారికి అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అలాగే వేములవాడలో టైలర్స్ కుట్టుకునే వారు చాలా బీదవారుగా ఉన్నారని వారికి రాబోయే రోజులలో ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్స్ ఇప్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వాసం భూమేష్ క్యాషర్ ఖాజా నహీముద్దీన్ పాషా ప్రధాన కార్యదర్శి కోడం సురేష్ ఉపాధ్యక్షురాలు గుడుసెల ఆశ సంయుక్త కార్యదర్శి అన్నే సంగీత సహాయ కార్యదర్శి నాగుల సురేష్ ప్రచార కార్యదర్శి శ్రీపతి సతీష్ కార్యవర్గ సభ్యులు గణేష్ మోహన్ భాగ్యశ్రీ మధుమిత లహరి వేముల వజ్రమ్మ చిలుక కావ్య తోపాటు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన రోడ్ పనులు పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్




నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :ఫిబ్రవరి 28:
రామగుండం 20వ డివిజన్ శివాజీ నగర్ లో సాయిబాబా టెంపుల్ దారిలో నూతన రోడ్ నిర్మాణ పనులను పర్యవేక్షించిన తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్. ఈ సందర్భంగా కన్నూరి సతీష్ కుమార్ " ఎంతో కాలంగా స్థానిక ప్రజలు, భక్తులు ఎదురు చూస్తున్న రైల్వే స్టేషన్ ఏరియా రామగుండం శివాజీ నగర్ సాయిబాబా మందిరం దారిలో నూతన రోడ్డు నిర్మాణం జరుగుతున్నందుకు ఆనందంగా ఉంది. ఈ రోడ్ నిర్మాణంకు సహకరిస్తున్న స్థానిక రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి, కమిషనర్ అరుణశ్రీ కి, మున్సిపల్ ఇంజనీర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తు, నాణ్యతతో కూడిన నిర్మాణం చేపట్టాలని గుత్తేదారుని కోరడం జరిగిందని అన్నారు.

# అనుమతి లేకుండా నిర్మించిన నిర్మాణాన్ని తొలిగించాలి

### పిర్యాదు చేసినజనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి బాస్కర్ రెడ్డి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త




చందానగర్ అప్పటి సిఐ క్యాస్ట్రో ప్రభుత్వ భూమిలో, జీహెచ్ఎంసీ డ్రైనేజీపై నిర్మించిన అక్రమ నిర్మా ణంపై చట్టప్రకారం చర్యలు తీసికోవాలని శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, జోనల్ కమీషనర్, చందానగర్ డిప్యూటీ కమీషనర్, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ లకు 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి. పిర్యాదు చేశారు. వివరాలకు వెళితే మాధవ బృందావన్ అపార్ట్ మెంట్ కు చెందిన డ్రైనేజీ చందానగర్ పోలీస్ స్టేషన్ వెనుక బాగాన ఉందని ఇది సర్వే 27 లో ప్రభుత్వ భూమిలో నుండి గౌతమి నగర్ లో ఉందని మేము ఎంత చెప్పిన పెద్దరూమ్ నిర్మించారని అట్టి నిర్మాణాన్ని తొలిగించాలని పిర్యాదు లో పేర్కొన్నారు. చట్ట పరిధిలో పని చేయాల్సిన పోలీసు అధికారి చట్ట వ్యతిరేక పనులు చేస్తే ఎలా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు?

# పౌర సంబంధాల శాఖ ఏవీఎస్ ఆఫీస్‌లో కిషోర్ బాబు పదవి విరమణ

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 28:
మెదక్ జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఏవీఎస్ గా విధులు నిర్వహించిన కిషోర్ బాబు శుక్రవారం పదవి విరమణ పొందారు.జిల్లా కలెక్టర్,కిషోర్ బాబుని శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగికి సహజమని గత 29 సంవత్సరాలుగా క్రమశిక్షణ, అంకితభావంతో సేవ చేసిన కిషోర్ బాబు గొప్ప వ్యక్తి అని కొనియాడారు.విధి నిర్వహణలో అందరి మన్ననలు పొందడంతో పాటు,ఉత్తమ సేవలు అందించారని తెలిపారు. సాధారణ ఉద్యోగ జీవితం నుండి మొదలై తన ప్రయాణంలో ఏవీఎస్‌గా పదవి విరమణ పొందడం తన క్రమశిక్షణకు, పట్టుదలకు నిదర్శనం అని తెలిపారు.రానున్న రోజుల్లో అష్టైశ్వర్యాలు ఆరోగ్యంతో ఉండాలని తెలిపారు.డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు మాట్లాడు తూ కిషోర్ బాబు అంటేనే క్రమశిక్షణ అని, ఎవరిని నొప్పించకుండా తన పనులు తాను చేసుకుంటూ ఉద్యోగ బాధ్యత నిర్వహించా లని గుర్తు చేశారు. 29 సంవత్సరాలు ఉద్యోగ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఉన్నత స్థాయిలో పదవి విరమణ పొందడం తమ శాఖకి చాలా గొప్ప విషయం అన్నారు. జీవితంలో కిషోర్ బాబు మరింతగా ఉన్నతంగా స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిషోర్ బాబు కుటుంబ సభ్యులు,మిత్రులు శర్మ, ఏపీఆర్ఓ బాబురావు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతర విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు

### ఆలయ ఈవో వినోద్ రెడ్డి సిబ్బంది

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ లో మహా శివరాత్రి జాతర 2025 అత్యంత ఘనంగా వైభవోపేతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా ఆలయ కార్యనిర్వహణాధికారి కె వినోద్ ధన్యవాదాలు తెలియజేశారు.సుమారు 2,55,675 లక్షల మంది భక్తులు ప్రస్తుతము వరకు శ్రీ స్వామి వారిని దర్శించు కున్నారని మహా శివరాత్రి జాతరను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రికి వేములవాడ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అఖిల్ మహాజన్ మరియు వివిధ శాఖలకు చెందిన



జిల్లా అధికారులందరికీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎల్ఆర్ఎస్ ఫీజుపై 25 శాతం రాయితీ....

### మార్చి 31 వరకు అవకాశం....
### శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో
### ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు



శేరిలింగంపల్లి నీలగిరి వార్త
ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఫీజు చెల్లింపులో 25 శాతం రాయితీని ప్రకటించారు. 2020 స్కీంలో భాగంగా ఎల్ఆర్ఎస్కు దరఖాస్తు చేసుకున్న వారికి ఈ రాయితీ వర్తిస్తుంది. ఈ మేరకు శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో బల్దియా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి హెల్ప్ డెస్క్‌ను శుక్రవారం ఏర్పాటు చేసారు. ఈ డెస్క లో బల్దియా అదనపు సీసీపీ గంగాధర్, జోనల్ సీపీ శ్యాంకుమార్, ఏసీపీ సాయిబాబలు అందుబాటులో ఉండి అక్కడికి వచ్చిన దరఖాస్తుదారుల అనుమానాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ అనధికారిక ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు 2020లో రూ . వెయ్యి రుసుము చెల్లించిన దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చునన్నారు. ఇందుకు గాను పూర్తి ఫీజును మార్చి 31 లోగా చెల్లిస్తే 25 శాతం రాయితీ లభిస్తుందన్నారు. దరఖాస్తుదారుల సౌలభ్యం కోసం వారికి తగు సేవలను అందించేందుకు జోనల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ప్రతి నిత్యం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బంది హెల్ప్ డెస్క్‌లో అందుబాటులో ఉండి సేవలను అందిస్తారన్నారు. నిర్ధరితకాలంలో స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవా లని కోరారు. ఆ సమయంలో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులో పొందుపరిచిన సెల్ నంబర్లకు తదుపరి ఫీజు చెల్లింపు సమాచారం చేరిందన్నారు. దరఖాస్తు పురోగతి, ఫీజు చెల్లింపు సమాచారం, డాక్యుమెంట్ల పరిశీలన సహా ఇతర అంశాలపై ఎటువంటి సందేహాలున్నా జోనల్ కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేసుకోవచ్చునని జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. వివరాలకు హెల్ప్ డెస్క్ నంబరు 9391869141 లో సంప్రదించాలని ఆయన సూచించారు. హెల్ప్ డెస్క్‌లో కొత్తగా ఎటువంటి దరఖాస్తులు స్వీకరించబడవని ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలని కోరారు. దరఖాస్తుదారులలో అవగాహన నిమిత్తం పలు ప్రాంతాలలో బ్యానర్లను సైతం ఏర్పాటు చేసామన్నారు.

# నేటితో సమగ్ర కుటుంబ కులగణన రీ సర్వే గడువు ముగింపు

### రీసర్వే గడువును తప్పని సరిగా పొడిగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి
### నేటితో రీ సర్వే గడువు ముగియనున్నందున బీసీ కుటుంబాలు సర్వేలో నమోదుకై కృషి చేయాలని బీసీ నేతలకు విజ్ఞప్తి....
### పొలాస నరేందర్ అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
ప్రభుత్వం నవంబర్ 6 నుంచి డిసెంబర్ 25 వరకు నిర్వహించిన ఇంటింట సమగ్ర కుటుంబ కులగణన సర్వే నివేదికలో డోర్ లాక్ వలన ఇతరత్ర పనుల వలన ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం తో పాటు కొంత మంది వివరాలు తెలుపుటకు నిరాకరించడం వలన (3.1శాతం) సుమారు 16 లక్షల జనాభ వివరాలు సర్వేలో నమోదు కాలేదని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు సర్వేలో నమోదు కానీ కుటుంబాల వివరాలను సేకరించుటకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 16 నుండి 28 వ తేది వరకు రీసర్వే చేయుటకు ప్రభుత్వం నిర్ణయం తీసుకొని రీసర్వేను ప్రారంభించడం జరిగిందని నరేందర్ అన్నారు ప్రభుత్వం విధించిన రీ సర్వే గడువు నేటితో ముగియు చుండెను డోర్ లాక్ వలన వలస తప్పిపోయిన కుటుంబాలతో పాటుగా రోడ్డు ప్రక్కన గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న వారి కుటుంబాల వివరాలను మరియు సంచార జాతుల వారి వివరాలను సేకరించుటకు ప్రభుత్వం విధించిన గడువు ఈ రోజుతో సరిపోనందున మరొక 15 రోజులు గడువును పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పొలాస నరేందర్ కోరారు. బీసీ కుటుంబాలు రీ సర్వేలో నమోదు చేసుకొనుటకు గాను బీసీ సాధికారిత సంఘం నేతలు కృషి చేయాలని విజ్ఞప్తి అని తెలిపారు.

# కార్మికులకు సభ్యత్వం కార్యక్రమం

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
ఎల్లారెడ్డి మండలం అడవి లింగాల గ్రామం భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మండల కమిటీ అధ్యక్షులు మర్లు సాయిబాబు మాట్లాడుతూ ఎల్లారెడ్డి మండలంలోని నిజమైన భవన నిర్మాణ కార్మికులు ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని మండలంలోని ఎంతమంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారో వారందరికీ ఈ సభ్యత్వం వస్తుందన్నారు. దీనివల్ల భవన నిర్మాణ కార్మిక లేబర్ కార్డులు ఎన్నున్నాయో తెలుస్తాయన్నారు కార్డులు ఉంటేనే నిజమైన కార్మికులు గుర్తించబడతాయన్నారు. పనిచేసే వారికే లేబర్ కార్డు పనిచేసే వారికే సభ్యత్వం పనిచేసే వరకే సంఘంలో పదవి అని సంఘ సభ్యులు నిర్ణయించారు ప్రభుత్వం కి కార్మికులు విజ్ఞప్తి చేశారు . ప్రమాదంగా చనిపోతే 10 లక్షలు. సాధారణంగా చనిపోతే 5 లక్షలు. పెండ్లి కానుక డెలివరీ కి 1, లక్ష. 55 సంవత్సరాలు నిండిన కార్మికునికి



5000 పింఛన్. ఆన్లైన్ సభ్యత్వం జీవితకాలం కొనసాగాలి అని. తెలంగాణ ప్రభుత్వం అమలు చేయాలని కోరుకుంటున్నాం . ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే లేబర్ కార్డు ఎంపిక పై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు సంఘ సభ్యులు మండిపడ్డారు బోకాస్ కార్డులు చేపిచ్చే వ్యక్తులు కు చట్టపరంగా శిక్షించాలి అన్నారు ఈ కార్యక్రమంలో అడవినింగాల్. గ్రామ నిజమైన భవన నిర్మాణ కార్మికులు వడ్డే రాజేందర్. పందింటి సాయిలు. మార్గం రవీందర్ పిట్ల సంగమేశ్వర్. మార్గం పోచయ్య. ఎరుకల ప్రకాష్. వడ్డే రమేష్. సెంట్రింగ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వెల్లుట్ల సంతోష్ కుమార్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందిన చీకులసైదులు తండ్రి చీకులనర్సింలు గురువారం రోజున అనారోగ్యంతో స్వర్గస్థులు అయిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ సైదులు కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబానికి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చీకుల నర్సింలు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు. బాదలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు.ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు యామ రాజయ్య,నాయకులు ఒట్లం భూమయ్య, నర్వ శంకర్, ఒట్లం ప్రకాష్ తదితరులున్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫైర్ సేఫ్టీ పై అవగాహన



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
మార్చి 5వ తేదీ నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ఉన్న సందర్భంగా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఉపాధ్యాయులకు విద్యార్థులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ ఆఫీసర్ ఎన్ అనిల్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత కనబడుట లేదు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



కామారెడ్డి పట్టణం గ్రీన్ సిటీ కాలనీలో నివాసముండే వనం సంగీత, భర్త పేరు పాపయ్య, వయసు 32 సంవత్సరాలు, అను ఆమె తేదీ 25-02-2025 నాటి రోజున, ఆమె భర్త అయిన పాపయ్య వారి బంధువులు చనిపోతే చావుకి వెళ్ళగా, ఆమె ఒక్కతే ఇంటివద్ద ఉన్నదని, తిరిగి రాత్రి 8గం.లకి చావు నుండి ఇంటికి తిరిగి వచ్చిన భర్తకి, ఆమె ఇంటివద్ద కనపడకపోయేసరికి, చుట్టూ ప్రక్కల వెతికి, చివరకు పీఎస్‌కి వచ్చి ఆమె తప్పిపోయిన ట్లుగా దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయడం జరిగింది..ఈమె ఆచూకీ తెలిసిన ఎవరైనా కూడా కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ నందు తెలపగలరు..
కామారెడ్డి పట్టణ సీఐ 8712686145 8712666242

# కేఫ్ టీ హోటల్‌ని ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
కామారెడ్డిపట్టణంలోని న్యూ బస్టాండ్ అమృత గ్రాండ్ హోటల్ పక్కన ది వింటేజ్ కేఫ్ టీ హోటల్ ను ప్రారంభించిన మాజీ తాజా మున్సిపాల్ చేర్పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం నియమించిన అధికారి సైదిరెడ్డిని కలవడానికి వచ్చిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సైదిరెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసేందుకు మహాసభ కార్యాలయానికి వచ్చిన రాష్ట్ర అధ్యక్షుడుగా పోటి చేస్తున్న శ్యాంసుందర్. అంత ర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త మహాసభ ,మాజీ ఉపాధ్యక్షుడు యాధా.నాగేశ్వరరావు గ చంద్రకుమార్ .. రామకృష్ణ సురేష్ ఆంజనేయులు శ్రీదర్ తదితరులు .

## ఫుట్ పై ఓవర్ బ్రిడ్జి పనులు వెంటనే ప్రారంభించాలి

**ఏఐసీసీ అధికార ప్రతినిధిని కలిసిన వర్డ్ అండ్ డీడ్ స్కూల్ ప్రతినిధులు**



**నీలగిరి వార్త రంగారెడ్డి**

టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ. మధుయాష్కీ గౌడ్ వర్డ్ అండ్ డీడ్. సీ ఈ ఓ. ఎబినేజర్ , స్టాఫ్ వెంకటరమణ రెడ్డి , ఆనంద్. , హయతనగర్ డివిజనల్ కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నగోని రవి గౌడ్, మాజీ అధ్యక్షులు గజ్జి శ్రీనివాస్ యాదవ్ తదితరులు కలిసి వర్డ్ అండ్ డీడ్ పాఠశాల మరియు జూనియర్ కళాశాల ముందు ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు వెంటనే ప్రారంభించాలని మనవి చేసామని దానికి వారు వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభించమని సూచించారు. వారికీ వర్డ్ అండ్ డీడ్ మేనేజ్మెంట్ మరియి స్టాఫ్ ప్రత్యేకముగా ధన్యవాదములు తెలియజేసారు.

## ప్రమాదాలకు నిలయంగా జాతీయ రహదారి

**నేషనల్ హైవే పైమునగాల మండల కేంద్రంలో వెలగని వీధి దీపాలు..**

**సామాజిక ఉద్యమకారుడు గంధం సైదులు..**





**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఫిబ్రవరి 28**

మునగాల:నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే 65వ జాతీయ రహదారి కారు చీకట్లో మగ్గుతుంది. జాతీయ రహదారి పై మునగాల మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుండి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు మధ్యలో ఏర్పాటు చేసిన డివైడర్ లైట్లు గత మూడు రోజుల నుండి వెలగడం లేదని, పలు ప్రాంతాలలో సిగ్నల్ లైట్లు కూడా వెలగడం లేదని మునగాల మండలం సామాజిక ఉద్యమకారుడు గంధం సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వాహన చోదకులు కు డివైడర్ కానరాక ప్రమాదాల బారిన పడిన ఘటనలు అనేకంగా ఉన్నాయని. రహదారి ప్రమాదాలను అధికారులు పాటించడం లేదని. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశాక. అది మూడు నాళ్ళ ముచ్చటగానే వెలగ కుండా ఉన్నాయని తెలిపారు. దీంతో రాత్రి సమయాల్లో ప్రజలకు ఇబ్బందికరంగా ఏర్పడుతుందని తెలియపరిచారు. హైవే అధికారులకు చరవాణి ద్వారా తెలియ పరచగా హైవే సిబ్బంది నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారు. డివైడర్ మధ్యలో నెలకొల్పబడిన లైట్లు వెలిగించే బాధ్యత హైవే యజమాన్యం కాదని, గ్రామపంచాయతీకి అప్ప చెప్పామని హైవే సిబ్బంది అంటుండగా మాకు ఎలాంటి సంబంధం లేదంటూ పంచాయతీ అధికారులు అంటున్నారు. ఇప్పటికైనా హైవే జాతీయ రహదారి సిబ్బంది స్పందించి డివైడర్ మధ్యలో ఉన్న లైట్లను వెలిగేలా చర్యలు తీసుకొని ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని సామాజిక ఉద్యమకారుడు గంధం సైదులు కోరారు.

## ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ ఆకస్మిక తనిఖీ

**పిల్లలతో రాత్రి భోజనం చేసిన మండలతహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు**

**"ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్.."**





**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఫిబ్రవరి 28**

మునగాల:మండలకేంద్రంలో ప్రభుత్వ ఎస్సి బాలుర హాస్టల్ ను శుక్రవారం సాయంత్రం 6:45 గం లకు మండలఅధికారులు తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ఆకస్మిక తనిఖీచేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈసందర్భంగా హాస్టల్లో ఉన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో మెనూ పాటిస్తున్నారా? సరైన భోజనం పెడుతున్నారా? భోజనంలో నాణ్యత ఉందా? లేదా? అని విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. హాస్టల్ పరిసరాల ప్రాంతాలను పరిశీలించారు. హాస్టల్ గదు లను ఎప్పటికప్పుడు శుభ్రంగా చేయిం చాలని తెలిపారు. హాస్టల్లో నిల్వ ఉన్న బియ్యం, పప్పు, ఆయిల్ పాకెట్లను పరిశీలించారు, హాస్టల్ లో లెట్ రూమ్ , స్థానపు గదులను శుభ్రంగా ఉంచాలని అలాగే నీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. అనంతరం విద్యార్థుల హాజరు పట్టికను, హాస్టల్ సిబ్బంది రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలని వార్డెన్ కు సూచించారు.

## టీయూడబ్ల్యూజే -ఐజేయూ సభ్యత్వ నమోదు ప్రారంభం



**త్వరలో జిల్లా మహాసభలు**



**నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లాలో టీయూడబ్ల్యూజే -ఐజేయూ బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా యూనియన్ కార్యవర్గ సమావేశం తొర్రూర్ లోని శ్రీరస్థు బ్యాంకెట్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 3 వ తేదీ వరకు జిల్లాలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిన తర్వాత జిల్లా మహాసభలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ మహాసభల సందర్భంగా జిల్లాలో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించనున్న ట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదును విజయ వంతం చేయాలని ఆయన కోరారు. ఆయా నియోజక వర్గాలకు జిల్లా కమిటీ బాధ్యులు, ఆయా ప్రెస్ క్లబ్ ల అధ్య క్షులు ఇంచార్జిలుగా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. జిల్లా బాధ్యులు సమిష్టిగా కృషి చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యునియాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మాఫీసిల్ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శ్రీనివాస జాతీయ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సలీమ్ పాషా, సత్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు కటకం సుభాష్, ప్రసాద్, సంయుక్త కార్యదర్శులు జగన్ గౌడ్, రాజేష్,కోశాధికారి సంరెడ్డి శశిపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాండు, వెగ్గలం శ్యామ్, బద్దుల మల్లేష్ యాదవ్, దర్శనం జంగయ్య, రచ్చ శేఖర్, ఆవంచ సురేందర్, పాల్గొన్నారు.

## పలు కాలనీలను సందర్శించిన జన సేన ఇంచార్జ్ డా. మాధవ రెడ్డి

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**



శేరిలింగంపల్లి జనసేన ఇంచార్జ్ డా. మాధవ రెడ్డి శుక్రవారం బిక్షపతి ఎంక్లేవ్ కాలనీని సందర్శించి, అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న మురుగు నీటి సమస్యలు, చెత్త, మంచినీటి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

మంచినీటి పైపులైన్ లీకేజీ %-% రెండు సంవత్సరాలుగా పరిష్కారం లేని సమస్య

ప్రజలు అత్యంత కీలకంగా ఎదుర్కొంటున్న సమస్య మంచినీటి పైపులైన్ లీకేజీ.

మూడు ప్రధాన చోట్ల పైప్ బ్రేక్ అవడంతో రోజుకు వేల లీటర్ల నీరు మురుగు నీటితో కలిసిపోతుంది.

స్థానికులు ఇప్పటికే రెండు సంవత్సరాల క్రితం వాటర్ బోర్డుకు ఫిర్యాదు చేశారు, కానీ ఇప్పటికీ పైపు మార్పు జరగలేదు. ఈ సమస్య ప్రజల ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ప్రమాదం ఉంది. ప్రభుత్వం తక్షణమే స్పందించాలి - లేకుంటే జనసేన బలమైన పోరాటం చేస్తుంది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, సంబంధిత అధికారులు తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలి. మురుగు నీటి సమస్యను నిర్లక్ష్యం చేయడం బాధాకరం. తక్షణ చర్యలు లేకపోతే, జనసేన తీవ్ర నిరసన కార్యక్రమాలకు సిద్ధమవుతుంది."స్థానికులు అనేక మార్లు హెచ్ ఎం డబ్ల్ ఎస్ ఎస్ బి (హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై ) అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర అసంతృప్తికి కారణమైంది.

బ్రిడ్జిపై చెత్త, దుర్వాసన, దోమల సమస్య %-% స్ట్రీట్ డాగ్స్ వల్ల రాత్రిళ్ల నడవడం కష్టం

బ్రిడ్జిపై పేరుకుపోయిన చెత్త వల్ల దుర్వాసన, దోమలు, అనేక వ్యాధులు వ్యాపిస్తున్నాయి.

స్ట్రీట్ డాగ్స్ కారణంగా రాత్రివేళ ప్రజలు రోడ్లపై నడవడం కూడా కష్టమైపోయింది. జిహెచ్ఎంసి హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కరించడంలో విఫలమయ్యారు.

జనసేన పార్టీ ప్రజల పక్షాన నిలుస్తుంది. ప్రభుత్వం స్పందించకుంటే, ప్రజలతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపట్టి, సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో జనసేన శేరిలింగంపల్లి ఇంచార్జ్ డాక్టర్ కొత్తపల్లి మాధవ రెడ్డి , చందానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వులిసి శ్రీనివాసరావు, చందానగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ అడ్డాల ఏడుకొండలు, హఫీజ్పేట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నిరంజన్, ఐటి వింగ్ ప్రదీప్ చౌడిచెట్టి శ్రీనివాసరావు, యానాల సాయి కృష్ణారావు, పంతాల సాయిరంగా, మరియు జన సైనికులు , కాలనీవాసులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ నగర పాలక సంస్థ అధికారులపై మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేసిన చైర్మన్ ఎత్తరిగోపి

**శేరిలింగంపల్లి (నిజాంపేట్) నీలగిరి వార్త**





నిజాంపేట్ నగర పాలక సంస్థలో కొంత మంది అధికారులపై తెలంగాణ రాష్ట్ర స్వచ్ఛ అటో టిప్పర్స్ రిక్షా డ్రైవర్స్ యూనియన్ చైర్మన్ ఎత్తరి గోపి మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు చేశారు. లక్షల కొద్దీ రూపాయలతో అనునిత్యం అవినీతికి పాటుపడుతు చెత్త సేకరణ చేసే కార్మికులను వేధిస్తున్నారని చైర్మన్ ఎత్తరి గోపి ఆరోపిస్తు మానవ హక్కుల కమిషన్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. శుక్రవారం నాడు హైదరాబాద్‌లో గల ఈ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేసిన అనంతరం మీడియాతో గోపి మాట్లాడుతూ తనదైనశైలిలో అవినీతి అధికారులపై ఆరోపణలు చేశారు.

నిజాంపేట్ నగర పాలక సంస్థ లో విధులు నిర్వహిస్తున్న సానిటేషన్ ఇన్చార్జి సుకృత రెడ్డి, మేనేజర్ పవన్ కుమార్, సూపర్ వైజర్ మహేశ్వరిలు సిబ్బంది రాములు నాయక్, మోహన్ రెడ్డి అడ్డు పెట్టుకొని తీవ్ర స్థాయిలో అవినీతికి పాల్పడుతున్నారని ఈ సందర్భంగా ఎత్తిరి గోపి ఆరోపించారు. సానిటేషన్ ఇన్చార్జి సుకృత రెడ్డి పై గతంలో అనేక ఆరోపణలు వచ్చిన సందర్భంగా ఆమె సస్పెండ్ చేశారని కొంత కాలం తర్వాత ఆమె తన పలుబడి ఉపయోగించుకుని తిరిగి అదే పదవిలో కొనసాగుతు యధావిధిగా అవినీతి పాల్పడుతూ మా కార్మికులను నానా విధాలుగా వేదిస్తున్నదని గోపి పేర్కొన్నారు. సుకృత రెడ్డి తో పాటు మేనేజర్ పవన్ కుమార్,సూపర్ వైజర్ మహేశ్వరిలు కూడా అవినీతి అక్రమాలకు రాములు నాయక్,మోహన్ రెడ్డి అడ్డుపెట్టుకుని చేస్తున్నారని వివరించారు. వీరి విషయంలో మానవ హక్కుల కమిషన్ తక్షణం తగు చర్యలు తీసుకుని ఉద్యోగాలనుంచి తొలగించాలని, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు కూడా ఈ సందర్భంగా స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా చైర్మన్ ఎత్తరి గోపి విజ్ఞప్తి చేశారు. మరి ఈ మానవ హక్కుల కమిషన్, ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని గోపి తెలిపారు.

## పదవ తరగతి వార్షిక పరీక్షలు మాల్ ప్రాక్టీస్‌కు తావివ్వకుండా, పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

పదవ తరగతి వార్షిక పరీక్షలు మాల్ ప్రాక్టీస్ కు తావివ్వ కుండా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్టుమెంటు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12-30 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 54 కేంద్రాల్లో 12,579 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష హాలులోకి విద్యార్థులను నిశిత పరిశీలన చేసి కేంద్రంలోకి పంపించాలని తెలిపారు. పరీక్ష హాలులోకి ఎలక్ట్రానిక్ గూడ్స్, గడియారాలు అనుమతించడం జరుగదని తెలిపారు. బయటి వ్యక్తులు ఎవరు కూడా పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని తెలిపారు. పరీక్ష ప్రశ్న పత్రాలను పోలీసు స్టేషన్ నుండి సరఫరా చేయడం జరుగుతుందని, కేంద్రాల్లో సూపరింటెండెంట్ గదిలో ఏర్పాటు చేసిన సి సి టివి ముందు ప్రశ్న పత్రాలను ఓపెన్ చేయాలనీ తెలిపారు. పరీక్షల నిర్వహణ అనంతరం ఏరోజుకారోజు జవాబు పత్రాలను పోస్టాఫీసుకు పంపించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు, పరీక్షల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సేవా సమితి నూతన కార్యవర్గాల నియామకం.

**బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు**

**రంగారెడ్డి ఉపాధ్యాక్షులు గా పంద్ర ప్రగడ లక్ష్మణ్ రావు**





**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

రంగారెడ్డి జిల్లా బ్రాహ్మణ సేవా సమితి ప్రధాన కార్యదర్శి గంప రామారావు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు, నగరంలోని బండ్లగూడలోని సహబావన అపార్ట్మెంటులో రంగారెడ్డి, మహబూబ్ నగర్,మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, జిల్లాల కార్యవర్గాల నూతన నియామకాలు చేపట్టినట్లు తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు మీడియాకు తెలిపారు. శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చెన్నూరి లక్ష్మీనరసింహారావు, కోశాధికారి మంత్రి సునీల్, ఉపాధ్యక్షులు కానాల శ్యాంసుందర్రావు (అడ్వకేట్) కార్యవర్గ సభ్యులు కరకపట్ల రామారావు, రంగారెడ్డి జిల్లా ప్రచార కార్యదర్శి గూడ జయరాం, రంగారెడ్డి జిల్లా మహిళా కన్వీనర్ నారప రాజు రజిని, కో కన్వీనర్ లత, గంగరాజు, బ్రాహ్మణ పెద్దలు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఆయన ప్రకటించారు రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా పెమ్మరాజు వెంకట కరుణాకర్ ప్రచార కార్యదర్శిగా కస్తూరి సంతోష్ కుమార్ కార్యవర్గ సభ్యులుగా గాదే హనుమంత రావు ఉపాధ్యక్షులు 1 మంత్రి రవీందర్రావు ఉపాధ్యక్షులు 2 రాజేశ్వరరావు ప్రచార కార్యదర్శిగా గూడా నరసింహారావు మరో ఉపాధ్యక్షులుగా పంద్రప్రగడ లక్ష్మణ్ రావు , ప్రచార కార్యదర్శిగా మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా కొండూరి మురళీధర్ రావు ప్రధాన కార్యదర్శిగా గౌరీభట్ల సురేష్ శర్మ ఉపాధ్యక్షులుగా మూల గిరి గిరి ప్రచార కార్యదర్శిగా గంభీరాపురం రవి శర్మ కార్యవర్గ సభ్యులుగా రామచంద్రుల లలిత పద్మజ ప్రచార కార్యదర్శిగా కరణం రాంప్రసాద్ ఈసీ మెంబర్గా చకిలం నాగేందర్ రావు వెంకటరమణ సహాయ కార్యదర్శిగా గూడా రాజేశ్వరరావు మహిళా కన్వీనర్ గా నారపరాజు రజని మరో మహిళా కన్వీనర్ గా కొల్లిమోర్ల లతా మహబూబ్నగర్ జిల్లాకు సంబంధించి ఉపాధ్యక్షులుగా వెల్దండ శ్రీనివాసరావు హైదరాబాద్ కు సంబంధించి ప్రచార కార్యదర్శిగా సుద్దాల నరసింహారావు తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో చింతల రజనీకాంత్ అధ్యక్షున ఎల్బీనగర్లో ఎస్బిఐ బ్యాంక్ పక్కన అమావాస్య అన్నదాన కార్యక్రమం జరుపబడినది.

ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ,తెలంగాణ ఆర్య మహా సభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష అభ్యర్థి శ్యామ్ సుందర్ గుప్త తో కలిసి పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కూర నాగరాజు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం గొప్పది అని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అమావాస్య అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి.ఎన్.రెడ్డి మాజీ కార్పొరేటర్ ముద్దగోని రామ్మోహన్ గౌడ్ గారి సతీమణి శ్రీమతి లక్ష్మీప్రసన్న గారు అలాగే సెక్రటేరియట్ యూనియన్ అధ్యక్షుడు రాములు గారు ఈరోజు అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన మా ఇంటర్నేషనల్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ కొత్త మాస్ కిరణ్ కుమార్ గుప్తా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా కోశాధికారి సునీల్ కుమార్ వనస్థలిపురం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు సిటీ మొబైల్స్ అధినేత సతీష్ కుమార్ గుప్తా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వనస్థలిపురం డివిజన్ జనరల్ సెక్రెటరీ అభిషేక్ కుమార్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కోశాధికారి మహేష్ కుమార్ గుప్తా వనస్థలిపురం వాసవి కన్యకా పరమేశ్వరి మరియు వనస్థలిపురం ఆర్యవైశ్య సభ్యులు రామలింగేశ్వర రావు గారు తాతయ్య గారు అలాగే నమస్తే తెలంగాణ ఎడిటర్ ఎడిటింగ్ లక్ష్మణ్ ఈరోజు అన్నదాన కార్యక్రమానికి మాకు సహకరించిన ముఖ్యమైన దాతలు కుర్ర నాగరాజ్ కుటుంబ సభ్యులు మరియు ఎల్బీనగర్ వ్యాపార సంస్థ నాయకులు కాలనీ వాసులు వారందరికి పేరుపేరునా ధన్యవాదాలు అలాగే వనస్థలిపురం ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ బోనగిరి శ్రీనివాస్ గారు పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్ స్టేషన్‌లో మరిచిపోయిన ఫోన్



### మహిళలకు అందించిన ఆర్టీసీ అధికారులు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ బస్ స్టేషన్ లో ఓ మహిళా ప్రయాణికురాలు తన విలువైన మొబైల్ ఫోన్ ను శుక్రవారం మర్చిపోయి వెళ్ళింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న కంట్రోలర్ దశరథంకు మొబైల్ ఫోన్ దొరికింది. విచారణ జరిపిన అనంతరం సెక్యూరిటీ గార్డ్ సమక్షంలో శుక్రవారం బాధితురాలికి మొబైల్ ఫోన్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బాధితురాలు ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధం గా నిజాయితీ చాటుకున్న కంట్రోలర్ దశరథంను డిపో అధికారులు అభినందనలు తెలిపారు.

# రైతుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలి


### రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్




నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్.

రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ లో సిపిఐ కార్యాలయంలో ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మభ్య మాటలతో రైతులను పక్కదోవ పట్టించిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారన్నారు. మిర్చి రైతులకు మద్దతు ధర, రైతుల రుణమాఫీ, సన్న రకం వడ్లకు బోనస్, రైతు భరోసా విషయంలో పలువురు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారందరికీ న్యాయం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, యల్లావుల రమేష్.జడ వెంకన్న, జక్కుల రమేష్, సుందరి పద్మ, జక్కుల శ్రీనివాస్. యల్లావుల ఉమా.చెన్నబోయిన సైదులు.చక్రాల స్టాలిన్, యల్లావుల సురేందర్.కుడి తొట్టి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ డే




దేవరకొండ నీలగిరి వార్త

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో శుక్రవారం సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాసులు సివి రామన్ చిత్రపటానికి పూలమానులు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ద్వారా భారతదేశానికి ప్రపంచ గుర్తింపు వచ్చిందని తెలిపారు. ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులు చేసిన సైన్స్ పరికరాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. సైన్స్ రంగంలో భారతదేశం ప్రపంచాన్ని అధిగమించిందని అనేకమైన ప్రయోగాలను చేయడంలో భారత సైన్స్ శాస్త్రవేత్తల ప్రయోగాలు భారత్ కు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చెరుపెల్లి శ్రీనివా సులు, చెరుపెల్లి కళ్యాణి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కల్లాల సంతోష్ రెడ్డి, లోక్య నాయక్, కర్నాటి పండరినాథ్ ,బక్కయ్య, రవి, కుకుడాల శ్రీనివాసులు, అబీద్ అలీ, కర్నాటి వెంకటేశ్వర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మునగాల ఆదర్శ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఫిబ్రవరి 28





భవిష్యత్తు అంతా సైన్స్ దే అని ఆ దిశగా విద్యార్థులు పఠానాశక్తిని పెంపొందించుకోవాలని ప్రిన్సిపాల్ బూర సైదయ్య సూచించారు. శుక్రవారం మునగాల మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి సైన్స్ రంగంలో విశేష సేవలు అందించిన మహా నీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ. సి వి రామన్ ఎఫెక్ట్ ను కనిపెట్టిన రోజును నేషనల్ సైన్స్ డే గా సేకరించడంతో ఫిబ్రవరి 28న భారత జాతీయ సైన్స్ దినోత్సవం ఏర్పడిందని అలాగే నిత్య జీవితంలో ప్రతి పని వెనకాల సైన్స్ దాగి ఉంటుందని దానిని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా బోధించా లన్నారు. పాఠశాలలో విద్యార్థులకు వక్తృత్వం, వ్యాసరచన, క్విజు పోటీలతో పాటు సైన్స్ సెమినార్ కూడా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఫెయిర్ నమూనాలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిద్దార్థ స్కూల్ నందు ఘనంగా సైన్స్ డే వేడుకలు



### సైన్స్ ఎగ్జిబిషన్‌తో పాటుగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించిన స్కూల్ యాజమాన్యం

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిద్దార్థ స్కూల్ నందు జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్‌లో అనేక అంశాలను ప్రదర్శించారు. సైన్స్, ఇంజనీరింగ్, పర్యావరణం, వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రదర్శనలు ఆకట్టుకునే విధంగా వున్నాయి. ఈ సందర్భంగా స్కూల్ నందు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ మరియు హెడ్ మాస్టర్ మద్రు హనుమంత రావు మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్‌లు విద్యార్థులలో దాగివున్న ప్రతిభ, సృజనాత్మకతను వెలికి తీయడానికి దోహదపడతాయని అన్నారు. తమ పాఠశాలలో 3 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్దులు సైన్స్ ఎగ్జిబిషన్ నందు అనేక వైజ్ఞానిక, సాంకేతిక అంశాలను సందేశాత్మక అంశాలను ప్రదర్శనలో వుంచారని, పలువురు తల్లిదండ్రులు, విద్యార్ది సంఘాల నాయకులు విచ్చేసి విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్నారని అన్నారు. పాఠశాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ నందు దాదాపుగా 100 రకాల వెజ్ టేరియన్ ఫుడ్ ఐటమ్స్ లను విద్యార్థులు తమ ఇంటి వద్ద తయారు చేసి తీసుకుని వచ్చారని, అవి ఎంతో రుచికరంగా వున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి రైతుల పంట పొలాలను కాపాడాలి

మద్దిరాల నీలగిరి వార్త మార్చి 1



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో ఎండిపోతున్న రైతుల పంట పొలాలను కాపాడాలని సిపిఎం మండల కమిటీ సమావేశం జరిగినది మండలంలో ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి ఎండిపోతున్న రైతుల పంట పొలాలను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కోట గోపి అన్నారు శుక్రవారం మద్దిరాల మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దీకొండ ఉపేందర్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశానికి హాజరై ఆయన మాట్లాడుతూ రైతంగానికి చేతికందాల్సిన పంట పొలాలు నీళ్లు లేక ఎండిపోతున్నడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు మండలంలో బోర్లు బావుల మీద ఆధారపడి వ్యవసాయం చేసిన రైతులకు భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో నీళ్లు రాక పంట పొలాలను కాపాడుకునే పరిస్థితి లేక తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు ఎస్ ఆర్ ఎస్ పి కాలువ ద్వారా నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు ఇప్పటికే రైతాంగం పండించిన పంటలకు సరైన మద్దతు ధర లభించక అప్పుల భారంతో ఇబ్బందులు పడుతుండడంతో మళ్లీ రవి సీజన్లో నీటి కొరతతో పంటలు ఎండిపోవడం బాధాకరమని ఆయన అన్నారు ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పోలోజు సైదులు సిపిఎం మండల కమిటీ సభ్యులు కల్లేపల్లి భాస్కర్ దేవరకొండ రంగయ్య బద్దం మల్లారెడ్డి శిబిరాల నారాయణ గుడి కందుల బ్రహ్మం పెరుమానుల మోష ఉబ్బని వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:



మునగాల:సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మునగాల మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు, శుక్రవారం సైబర్ నేరాల పైన గంజాయి, డ్రగ్స్ మత్తు మందుల పై రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమంఏర్పాటుచేయడం జరిగినది. ఏ ఎస్ ఐ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,జిల్లాఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై సైబర్ నేరాలపై, గంజాయి,డ్రగ్స్ ,మత్తు మందులు,గుట్కా పై పటిష్టంగా పనిచేస్తున్నామనితెలిపారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు,బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు,ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు,ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని తెలిపారు. సైబర్ మోసాల పై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలనిఅన్నారు.అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని. అతివేగం ప్రయాణించ వద్దు అని వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.వ్యక్తిగతసమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డి పి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చే అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు.

యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు,డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించొద్దు అని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు, ఈకార్యక్రమంలో ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్, పోలీస్ సిబ్బంది శివ కోటేశ్వరరావు,జ్యోతి,కళాబృందం ఇంచార్జి యల్లయ్య,గోపయ్య, గురు లింగం,కృష్ణ,చారి, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

# రఘు కుటుంబాన్ని పరామర్శించిన, ఎంజెఎఫ్ జాతీయ అధ్యక్షుడు దాసు

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:



మునగాల:సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పడిశాల రఘు ఇటీవల మృతి చెందడంతో.. శుక్రవారం రఘు నివాసానికి చేరుకొని రఘు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మాదిగ జర్నలిస్టుల జాతీయ అధ్యక్షుడు దాసు మాట్లాడుతూ... కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టుల తరఫున ముందుండి ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టాడని అలాగే మాదిగ జర్నలిస్టులకు రాష్ట్ర నాయకుడిగా ఎన్నో సేవలందించారంటూ ఈ సందర్భంగా గుర్తు చేశారు. రఘు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. పడిశాల రఘు మృతి పట్ల ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కూడా తీవ్ర విచారం వ్యక్తం చేశారని తెలిపారు. రఘు కుటుంబాన్ని పరామర్శించేందుకు మంద క్రిష్ణ మాదిగ కూడా సిద్ధంగా ఉన్నారని త్వరలోనే రఘు కుటుంబాన్ని పరామర్శిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగాఉన్న మాదిగ జర్నలిస్టులు మరియు ఎమ్మార్పీఎస్ అనుబంధసంఘాలు నాయకులందరూ రఘు కుటుంబానికి అండగా ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు కోట రాంబాబు, బంక వెంకట్ రత్నం, పిడమర్తి గాంధీ, జిల్లా నాయకులు బొంగారాల మట్టయ్య, తోటపల్లి నాగరాజు, రవీందర్ , నియోజకవర్గ నాయకులు చెరుకుపల్లి శ్రీకాంత్,సత్యరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విశ్వనాథ ఆలయం నుండి నందివాహనంపై శోభాయాత్ర



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట పట్టణంలోని తహసీల్దారు కార్యాలయం వద్ద గల శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి ఆలయం నందు శుక్రవారం నాడు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు దాతలు ఏలె వేణుగోపాల్ జయమ్మ ల ఆధ్వర్యంలో వ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇవో లక్ష్మణ రావు, ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ, సహాయ అర్చకులు సాగర శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇవో మాట్లాడుతూ ఆలయం నందు శివరాత్రి ఉత్సవాలు కన్నులపండువగా నిర్వహించామని చెప్పారు. గురువారం రాత్రి శివపార్వతుల కళ్యాణం బొడ్రాయి బజార్‌లోని కళ్యాణమండపం నందు భక్తజనుల హర్షధ్వానాల మధ్య కన్నులపండువగా నిర్వహించామని చెప్పారు. శుక్రవారం సాయంత్రం పూలమాలలతో అలంకరణ చేసిన నంది వాహనం పై పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను వుంచి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ దేవయ్య, బెల్లంకొండ భరత్, సారగండ్ల నరేష్, శీలా శంకర్, సిబ్బంది భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# బలిహరణ బండ్లు తిరుగుట పారువేట మహోత్సవం



మద్దిరాల నీలగిరి వార్త మార్చి 1

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం మద్దిరాల గ్రామంలో బలిహరణ బండ్లు తిరుగుట పారువేట మహోత్సవం జరిగినది మద్దిరాలలో స్వయంభు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం ఉదయం గ్రామంలో బలిహరణ సాయంత్రం ఎడ్ల బండ్లు తిరుగుట పారువేట మహోత్సవం వైభవంగా జరిగాయి అనంతరం స్వామివారు ఊరేగింపుగా వీధులలో తిరుగుతూ గ్రామంలోని మహిళలు మంగళ హారతులతో స్వామివారికి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో అర్చకులు ఆమంచి అనంతరామశాస్త్రి రాజోలు రమేష్ శర్మ రాజోలు ప్రసాద్ శర్మ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన ప్రసన్న హరికృష్ణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసిన తరువాత బైంసా నుంచి బ్యాలెట్ బాక్స్‌లు, సిబ్బందితో కరీంనగర్ వస్తున్న ఆర్టీసీ బస్సు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పులి ప్రసన్న హరికృష్ణ శుక్రవారం పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారికి ఉన్నతమైన చికిత్సను అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు. ప్రమాద బాధితులకు అండగా ఉంటానని ఆయన వారికి మనోధైర్యాన్ని కల్పించారు.

# తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ గట్టుప్పల మండల కమిటీ అధ్యక్షులుగా అశోక్

గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఫిబ్రవరి 28:




తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టుల పోరం గట్టుపల్ మండల కమిటీ అధ్యక్షులుగా వర్కాల అశోక్ ను జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్, టీజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు పోలగొని లక్ష్మీకాంత్, జిల్లా నాయకులు మునుకుంట్ల గాలయ్య ఆధ్వర్యంలో శుక్రవారం గట్టుపల్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మునుగోడు నియోజకవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జయశంకర్, ఐ.జే.యూజాతీయ నాయకులు అవ్వారి భాస్కర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రయోజనం చేకూర్చే అక్రిడేషన్ కార్డుల జారీలో కోతలు విధించడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అవసరమైతే రోడ్డు ఎక్కి అయినా జర్నలిస్టుల హక్కులకు భంగం కలగకుండా ప్రత్యక్ష పోరాటాలకు టియు డబ్ల్యూజే హెచ్ -143 యూనియన్ ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధంగా ఉంటుందన్నారు. టీయూడబ్ల్యూజే ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘం ఏ ఒక్క పార్టీకి వ్యతిరేకం, అనుకూలం కాదని, ఏ ప్రభుత్వం ఉన్నా జర్నలిస్టుల హక్కులకు భంగం కలగకుండా, వారి సంక్షేమం కోసం మాత్రమే పనిచేస్తుందని ఆయన వెల్లడించారు. తెలంగాణలో 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న ప్రభుత్వంతో జర్నలిస్టులకు అవసరమైన అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందని, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిధిని సమకూర్చుకొని కరోనా సమయంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలిచి ఒక్కొక్క కుటుంబానికి రెండు లక్షల రూపాయలు సహాయం అందించడంతో పాటు, వారి పిల్లల విద్యాభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందని,, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులందరికీ అండగా నిలిచిన చరిత్ర టీయూడబ్ల్యూజే హెచ్ -143కి దక్కిందన్నారు.

జర్నలిస్టుల యూనియన్‌ను పటిష్టవంతం చేయడానికి మండల స్థాయి నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తే వారం రోజుల్లోగా సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి యూనియన్ గుర్తింపు కార్డులు జారీ చేస్తామని తెలిపారు.మునుగోడు నియోజకవర్గంలోని చండూరు, నాంపల్లి, మరిగూడెం, గట్టుప్పల్, మునుగోడు, మండల కమిటీలను నూతన కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సభ్యత్వం ఉన్నవారికి మాత్రమే కమిటీలలో చోటు కల్పించాలని గుండగోని జయ శంకర్ గౌడ్ అన్నారు. జర్నలిస్టుల విస్తృతస్థాయి సమావేశానికి ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్ అవ్వారిభాస్కర్ కార్యక్రమానికి హాజరై జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు. సీనియర్ జర్నలిస్ట్ గాలెంక గురుపాదం మాట్లాడుతూ జర్నలిస్టులకు పైసా ఆదాయం లేకున్నా ఈర్ష స్వభావంతో కలిసి కట్టుగా ఉండడం లేదని, ఐక్యత లోపిస్తే జర్నలిస్టుల ఉనికి ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ టీయూడబ్ల్యూజే -143 నూతన కమిటీకి అధ్యక్షులుగా బొడ్డుపల్లి సతీష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కోడి రాములు, గట్టుపల్ మండల కమిటీ అధ్యక్షులుగా వర్కాలఅశోక్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా కామిశెట్టి యాదయ్యను ఎన్నుకున్నారు. త్వరలో పూర్తిస్థాయి కమిటీని ప్రకటిస్తామని నూతన అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుపల్లి సతీష్, కోడి రాములు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీకాంత్ సీనియర్ జర్నలిస్ట్ ఎం గాలయ్య, శ్రీశైలం, రామస్వామి, జి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

రాష్ట్రవ్యాప్తంగా మార్చి 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు పోలీసు ఉన్నత అధికారులు, జిల్లా అధికారులతో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఇంటర్ వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.
వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని,మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండ నిర్వహించాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో మెడికల్ టీమ్ ఏర్పాటుచేయాలని, ఇతర బయటి వ్యక్తులు లోనికి రాకుండా పరిశీలించాలని, ఇన్విజిలేటర్ గా ఇతర మండలాల టీచర్లను నియమించాలని అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ లో బస్ పాసు ఏ రూట్లలో ఉన్ననూ, తన ఇంటి నుండి పరీక్ష కేంద్రానికి ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఆర్టీసీ అధికారులు తెలిపారు. జిల్లాలో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు గ్రామీణ ప్రాంతంలో. 13,744, పట్టణ ప్రాంతంలో 20,394 ఉన్నాయని తెలిపారు. ఆయా దరఖాస్తులను పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ ప్రభాకర్, పలు శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎదుట ఇద్దరు మావోయిస్టులు లొంగుబాటు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా ఎస్పి సింధు శర్మ, ఎదుట నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన అజ్ఞాతం లో వున్న (02) ఇద్దరు సభ్యులు లొంగిపోయారు.
పలు హింసాత్మక ఘటనల్లో ప్రత్యక్షంగా పాల్గొని లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టు సభ్యులు
పోరు వద్దు !! ఊరు ముద్దు !!
ఆయుధాలను మరియు అజ్ఞాతాన్ని వీడండి!! జనజీవన స్రవంతిలో కలవండి!!
లొంగిపోతే పునరావాసం కల్పిస్తామన్న. జిల్లా ఎస్పి సింధు శర్మ,
శుక్రవారం రోజున 28.02.2025 తేదీన నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన (2) ఇద్దరు సభ్యులు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహకారాలు మరియు లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని ఈ ఇరువురి మావోయిస్టులు కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ ఎదుట జిల్లా పోలీసు కార్యాలయంలో లొంగిపోయారు.
లొంగిపోయిన మావోయిస్టు సభ్యుల వివరములు:

1.గుర్రాల విజయ్ కుమార్ ఏ ఆకాష్ , తండ్రి: చంద్ర శేఖర్ కపూర్ (లేట్), వయస్సు : 36 సం.లు,
కులం : ఎస్టి (నాయక్ పాడు) ఛెర్ల గ్రామం, బద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ రాష్ట్రం. (యూజీ క్యాడర్/ టెక్నికల్ టీం మెంబర్)
ఇతను 2022 సంవత్సరంలో హిడ్మా నాయకత్వంలోని సిపిఐ మావోయిస్టు పి ఎల్ జి ఏ మొదటి బెటాలియన్ లో పార్టీ



పార్టీలో సప్లై టీం మెంబర్ గా పనిచేసాడు. 2024 ఇతడిని టెక్నికల్ టీం మెంబర్ గా తీసుకున్నారు. అ తరువాత నుండి ఇతను అజ్ఞాతము లోకి వెళ్ళి బెటాలియన్ లో టెక్నికల్ టీం మెంబర్ గా కొనసాగాడు.
2 సోడి బాల కృష్ణ, తండ్రి: వీరయ్య, వయస్సు: 23 సంవత్సరాలు, కులం : డోర్ల కోయ, పెద్ద ఉట్లపల్లి గ్రామం, ఉసూర్ ,బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.
ఇతను 2018 సంవత్సరంలో చర్ల ఏరియా కమిటీ మలేషియా మెంబర్ గా అరుణ్ డివిసి ఆధ్వర్యంలో చేరడం జరిగింది. 2019 సంవత్సరంలో చర్ల ఏరియా కమిటీ పార్టీ మెంబర్గా శారదా ఏసిఎస్ ఆధ్వర్యంలో పనిచేయడం జరిగింది. 2022-23 లో మణుగు ఏరియా కమిటీ ఏసీఎస్ మంగుతు గార్డుగా పనిచేయడం జరిగింది. తర్వాత నుండి ఇప్పుడు లొంగిపోయేంతవరకు చర్ల కమిటీ ఏసీ మెంబర్ గా పని చేసినాడు.

- నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ సిద్దాంతల పట్ల ఆకర్షితులై పార్టీ లో చేరిన ఈ ఇరువురు సబ్యులు పార్టీ లో జరుగుతున్న అర్థం లేని హింస, సిద్దాంతలెమీ మొదలగు సంఘటనలను చూసిన తర్వాత వారికి పార్టీ పై ఉన్న భ్రమలు తొలిగిపోయి వాస్తవాన్ని గ్రహించినారు. సిపిఐ మావోయిస్టు పార్టీ ప్రజలకు దూరం అయి, పతనము అంచున ఉన్నది అని, ఛత్తీస్ గఢ్ లో జరుగుచున్న సంఘటనలను బట్టి అర్థం చేసుకున్నారు. ఈ దశలో పార్టీ లో కొనసాగడం సరైనది కాదని గ్రహించి పోలీసు వారి ఎదుట లొంగిపోవటానికి వచ్చారు. ఛత్తీస్ గఢ్ లో చాలా మంది మావోయిస్టు లు, మిలీషియ సభ్యులు మరియు సానుభూతి పరులు పార్టీ ని వదిలేసి వేరే ప్రాంతానికి వెళ్ళి పోతున్నారు అని వీరి ద్వారా తెలిసింది.

కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ మంత్రి తరపున, అజ్ఞాతములో ఉన్న మావోయిస్ట్ లను జన జీవన స్రవంతి లోకి రావాలిసినదిగా కోరుచున్నాము. తెలంగాణ మావోయిస్ట్ లు వారి గ్రామాలకు తిరిగి రావాలని, తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాము.

- సిపిఐ మావోయిస్ట్ పార్టీ సిద్దాంత లేమి తో మరియు ఇతర అనేక కారణాలతో, పూర్తిగా బలహీన పడినది. అజ్ఞాత మావోయిస్ట్ లు వారి ఊర్లకు తిరిగి వచ్చినట్లయితే, తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన, అజ్ఞాత మావోయిస్ట్ ల ఇచ్చే పునరావాస పథకాలు మరియు ఇతర సహాయ సహకారాలు ఇవ్వబడుతాయి, వారు స్వతంత్రంగా జీవించే విధంగా ప్రభుత్వం వారికి తోడ్పాటును అందిస్తోంది.

లొంగిపోయిన సభ్యులకు జీవనోపాధి పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని ప్రతిఫలాలను అందజేయడానికి కామారెడ్డి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కృషి చేస్తాము అని ఎస్పి తెలిపారు.

## సాయి మెరిట్ హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



ముదిగొండ నీలగిరి వార్త ఫిబ్రవరి 28.

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కన్న కలలను నిజం చేసే దిశగా ఆ చిట్టి చేతులు కదిలాయి. చిన్నారుల మదిలో నిక్షిప్తమైన శాస్త్రీయ భావనలు జాతీయ సైన్స్ ఎక్స్ పోలో సాక్షాత్కరించాయి. తాము తయారు చేసిన ప్రయోగాల నమూనాలతో విద్యార్థులు బాల శాస్త్రవేత్తలుగా నిరూపించుకున్నారు. తరగతి గదులే దేశ భవిష్యత్తుకు పునాదులంటూ ఓ మేధావి చెప్పిన మాటలను సాయి మెరిట్ హై స్కూల్



పాఠశాల విద్యార్థులు అక్షరాల నిజం చేస్తున్నారు. ముదిగొండ మండల పరిధిలోని కమలాపురంలోని సాయి మెరిట్ హైస్కూల్లో శుక్రవారం నిర్వహించిన జాతీయ సైన్స్ డే ఇందుకు వేదికైంది. ఈ కార్యక్రమాన్ని మెరిట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కందుల శంకరయ్య తొలిత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రవేత్తల ఆలోచన విధానాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని తమకున్న వనరులతో ప్రయోగాలు చేయటం అలవాటు చేసుకోవాలని సూచించారు. తద్వారా మేధో శక్తి పెంపొందుతుందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూరంపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న విజ్ఞాన ప్రతిభను వెలికి తీయడానికి సైన్స్ ఎక్స్ పో నిర్వహించామన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు రకాల నమూనాలు వారి అభిరుచిని ప్రతిబింబిస్తున్నాయన్నారు. ఈ ప్రదర్శనలో జలచక్రం, సౌరశక్తి, వ్యర్థాల నిర్వహణ,నీటి కాలుష్యం, గాలి కాలుష్యం,నీటి శుద్ధీకరణ, ఆహారపు గొలుసు, బిందు సేద్యం,అడవుల నిర్మూలన మరియు అడవుల పెంపకం వల్ల నష్టాలు లాభాలు, వంటి అంశాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నారాయణరావు, శ్రీనివాస్, నాగ బిక్షం,సుధాకర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైశ్య సత్రంలో అమ్మవారికి అభిషేకం చేసిన నూతన కార్యవర్గ సభ్యులు: వలపి శెట్టి లక్ష్మీరాజ్యం గుప్త



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రతల రామారెడ్డి లోని సుప్రసిద్ధ కాలభైరవ స్వామి ఆలయం రతల రామారెడ్డి గ్రామంలో గల ఆర్యవైశ్య సత్రంలో అధ్యక్షుడు గంజి సతీష్ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజశేఖర్, ఉపాధ్యక్షులు వలపిశెట్టి లక్ష్మీరాజ్యం, కోశాధికారి ఉప్పల రమేష్, ఉప కార్యదర్శి పరిగెల శ్రీనివాస్ మాజీ సర్పంచ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వలపి శెట్టి లక్ష్మీ రాజ్యం గుప్త మాట్లాడుతూ ఈ సంఘానికైనా నిరంతరం పర్యవేక్షణ సమయానుకూలంగా ఎలక్షన్స్ జరగాలని అప్పుడే సంఘానికి అయినా దేనికైనా హేతుబద్ధంగా ఉంటుందని తాను మాత్రం ఎక్కడైనా అన్యాయం జరుగుతే చూస్తూ ఊరుకోలేనని న్యాయం కోసం నిరంతరం పోరాటం చేస్తారని వైశ్యుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడతానని తెలియజేయడం జరిగింది.

## నగరంలో నాయి బ్రాహ్మణుల ఆందోళన



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ నాయి బ్రాహ్మణులు పోచం మైదాన్ 80 %ట్% రోడ్ లో ఇతర సామాజిక వర్గానికి (మైనార్టీ) చెందిన వ్యక్తులు సెలూన్ షాపు నిర్వాహనకై ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుసుకున్న నగర నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కస్తూరి సతీష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నగర నాయి బ్రాహ్మణులు ఆందోళన చేశారు, మా జీవనోపాధి అయిన మా కులవృత్తిని ఇతర సామాజిక వర్గానికి చెందినవారు చేయవద్దని హెచ్చరించి,ఆ షాపు యొక్క యజమానిని షాపు నిర్వహించే నిర్వాహకుడు సాబీర్ చేత అందరి సమక్షంలో షాపు నిలిపి వేస్తున్నాను అని ప్రమాణం చేపించడం జరిగింది, ఈ షెటర్ నందు నేను సెలూన్ షాపు కు సంబంధించిన ఏ విధమైన షాపును నిర్వహించనని నాయి బ్రాహ్మణులందరి సమక్షంలో షాపు ఓనర్ ముందు సాబీర్ మాట ఇస్తూ ప్రమాణం చేయడంతో ఆందోళన విరమించారు,ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు కస్తూరి సతీష్ మాట్లాడుతూ మా యొక్క కులవృత్తిని నమ్ముకుని నిరుపేద వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి మా యొక్క పొట్ట కొట్ట వద్దని విజ్ఞప్తి చేస్తూ. మా నాయి బ్రాహ్మణుల కులవృత్తులకు ఇతర కులస్తులు రావద్దని హెచ్చరించినారు.. ఈ కార్యక్రమం లో జిల్లా నాయి బ్రాహ్మణ కమిటీ సభ్యులు రాజేందర్ దశరథం సతీష్ కుమార్ మధుసూదన్ సందేటి వేణు నాగరాజు కర్ణాకర్ కృష్ణ సదానందం రాజేష్ యుగేందర్ కన్నయ్య ఉపేందర్ రమేష్ రాజు కిరణ్ రవీందర్ సహదేవుడు మహేష్ రవి చందర్ శ్రీకాంత్ నవీన్ బిక్షపతి వెంకట్ పూర్ణచందర్ వెంకటయ్య యాదగిరి వెంకట్ దామోదర్ సాంబమూర్తి శ్రవణ్ సురేందర్ భాస్కర ప్రశాంత్ నవీన్ జెట్టిసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తకు అండగా బిఆర్ఎస్.. ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన లింగాల



ముదిగొండ నీలగిరి వార్త ఫిబ్రవరి 28.

మండల పరిధిలోని వనవారికిస్తాపురం గ్రామానికి చెందిన. ఎస్.కె మీరా సాహెబ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా పార్టీలో సభ్యత్వం నమోదు చేసుకోగా కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ 2,00,000/బిరెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్ వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమలరాజు అందజేశారు.
తెలంగాణ రైతు గుండె చప్పుడు క్యాలెండర్ ఆవిష్కరించిన లింగాల.
తెలంగాణ రైతు గుండె చప్పుడు క్యాలెండర్ను జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ లింగాల కమరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్రం మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ ప్రస్తుత రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడేందుకు రైతులు



సమస్యలను తరుపున గొంతెత్తేందుకు ఈ నూతన క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు.
మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్‌ను పరామర్శించిన: లింగాల.
మండల పరిధిలోని మేడేపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సతీమణి ఫ్యామిలీ నాగమణి ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం విదితమే. ఈ సందర్భంగా హరిప్రసాద్ స్వగ్రామైన మేడిపల్లిలో తన నివాసానికి వెళ్లి తనని పరామర్శించి మాట్లాడారు. లింగాల వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకట్, పోట్ల ప్రసాద్, మందారపు ఎర్ర వెంకన్న, బీసీ సెల్ అధ్యక్షులు తోట ధర్మారావు, సివవరాజ్ , ఉపేందర్ , శ్రీను, బత్తుల వెంకటావు, నాగేశ్వరరావు, నాగయ్య, నరసింహారావు, పచ్చ సీతారామయ్య, బాబు, గురుమూర్తి, భద్రయ్య కిషాపురం గ్రామ బిఆర్ యస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్చి 1న ఎమ్మార్పీఎస్ అమరుల దినోత్సవం జరపాలి



ముదిగొండ నీలగిరి వార్త ఫిబ్రవరి 28.

ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో 30 ఏండ్లుగా జరుగుతున్న పోరాటంలో అమరులైన వారి త్యాగాలకు గుర్తుగా పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మార్చి 1న ముదిగొండ మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో మాదిగ అమరవీరుల సంస్మరణ సభలు ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు. అనిల్ మాదిగ మరియు ఎం ఎస్ పి మండల అధ్యక్షులు పడిశాల. నాగేశ్వరరావు మాదిగ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ అధికార ప్రతినిధి యద్రాతి.నాగరాజు మాదిగ గుంజులూరి.నరేష్ మాదిగ రామారావు మాదిగ వెంకటేశ్వర్లు.రాంబాబు తదితరులు పాల్గొన్నారు..

## సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్న 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం 32వ డివిజన్ లోని వాణి విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విద్యార్థులు చేసిన ప్రయోగాలను చూసి అభినందించడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరట విద్యార్థులకు సైన్స్ ను గూర్చి చెప్పకుండా మూఢ విశ్వాసాలను పెంపొందించేగా ఉందని అన్నారు విద్యార్థులు రానున్న రోజులలో టెక్నాలజీ కి అనుగుణంగా విద్యతోపాటు ప్రయోగాలపై కూడా దృష్టి పెట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సామల సుధాకర్ సరూప , భూపాల్ రావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భస్త పూర్వ లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన సదస్సు

హనుమకొండ నీలగిరి వార్త.

గర్భస్త పూర్వ పిండ లింగ నిర్ధారణ చట్టం(%ూజడూచీఱ%) జిల్లా స్థాయి అడ్వైసరీ కమిటీ సమావేశ%శీ% శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో డాక్టర్. ఏ. అప్పయ్య , అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.అడ్వైసరీ కమిటీ సమావేశంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్. ఏ. అప్పయ్య మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ మరియు ఇతర విభాగాలు లింగ వివక్షత, బాలికల ప్రముఖత పై అవగాహన తో పాటు %ూచీఱ% చట్టం, %మ్టీూ% చట్టం ఖచ్చితంగా అమలుకు కృషి చేయడం జరుగుతున్నదని అయినపట్టికి కొందరు గర్భిణీ స్త్రీలు పరీక్షల నిమిత్తం, లింగ నిర్ధారణ కోసం, అబార్షన్ కోసం డాక్టర్లు, అర్హత లేని వైద్యులను సంప్రదిస్తున్నారని ఇది చట్ట విరుద్ధామన్నారు. %మ్టీూ% చట్టం ప్రకారం ప్రత్యేక పరిస్థితులలో అర్హులైన వారికి అబార్షన్ కి గుర్తింపు పొందిన ఆసుపత్రులలో అవకాశం కల్పించిందన్నారు. కమిష్ నర్ కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశం ప్రకారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిభంధనలు ఉల్లగించిన వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చట్టం ఉల్లంఘిస్తున్న వారి వివరాలు 104,1098 లేదా డయల్ 100 కి తెలియచేయాలన్నారు. సభ్యులు ఇచ్చిన సలహాల ప్రకారం కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే %మ్టీూ% కిట్స్ అమ్ముతున్నతు



వంటి మందుల షాప్ ల నిర్వహకులు అమ్ముతున్నటు వంటి వారి వివరాలు, ప్రిస్క్రిప్షన్ చేసిన డాక్టర్ వివరాలను తప్పకుండా రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు.
జిల్లా పౌర సంబందాల శాఖాధికారి %+ఎ% భాను ప్రసాద్ మాట్లాడుతూ తమ యొక్క కళా బృందాల వారిచే ఈ అంశాల పై కళా జాత ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు.
ఈ సమావేశంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్. ఏ. అప్పయ్య జిఎంహెచ్ ప్రొఫేసర్ గైనకాలజిస్ట్ డాక్టర్ జే. రాజేశ్వరి, %ూవీఎచీ% డాక్టర్ మంజుల, జిల్లా పౌర సంబందాల శాఖాధికారి శ్రీ %+ఎ% భాను ప్రసాద్, డాక్టర్.%చీ%. కవిత, డాన్ బస్కో స్వచ్ఛంధ సంస్థ నుండి పి. సంతోష్ కుమార్,టి. రాజు జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, %యా% ప్రసన్న కుమార్, పాల్గొన్నారు.

## సికెఎం ఆసుపత్రిలో అన్నప్రసాద వితరణ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పాత బీటు బజారులోని శ్రీ వాసవి గణపతి సేవాసమితి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం వరంగల్ సికెఎం ప్రసూతి ఆసుపత్రిలో అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఇంతెజార్ గంజ్ ఎస్.ఐ చాంద్ భాషా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవాసమితి గౌరవాధ్యక్షులు యర్ర ప్రకాశం మాట్లాడుతూ సమితి సభ్యుల సహాయ సహకారాలతో గత 9 సంవత్సరాలుగా ప్రతీ నెల అమావాస్య, సంకట చతుర్థి వేళల్లో సికెఎం ఆసుపత్రిలో 400 మందికి అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలూరు పెద్ద పున్నారావు, దోమకుంట్ల సతీష్, దివ్వెల పూర్ణ, ఓమ నమశ్శివాయ, అడ్డగుడి రాజేందర్, ఇమ్మడి శ్యామ్, జి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

